

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 15 జూలై 2026 పేజీలు : 04


# అదనపు బాధ్యతల పేరుతో పాఠశాల పర్యవేక్షణ గాలికి...!

**- ప్రతిరోజు మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్తున్న పలువురు టీచర్లు - విద్యార్థులతో భోజనం గిన్నెలను మోయిస్తున్న వైనం - కంపు కొడుతున్న మరుగుదొడ్లు - కొన్ని నెలలుగా ఒక్క పీరియడ్ కూడా చెప్పని హెచ్ఎం - ఇది అనంతపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 2 లోని పరిస్థితి**




మధ్యాహ్న భోజనం గిన్నెలను మోస్తున్న విద్యార్థులు ,అధ్వానంగా ఉన్న మరుగుదొడ్లు

**అనంతపురం న్యూటౌన్, జూలై 14 ప్రభాతవార్త**

ఆపాఠశాల హెచ్ఎం కి ఎంఈఓ గా అదనపు బాధ్యతలు అప్పగించడంతో పాఠశాల పర్యవేక్షణను గాలికి వదిలేశారు. అదనపు బాధ్యతలు అప్పగించినప్పటినుండి ప్రతిరోజు చెప్పాల్సిన ఒక పీరియడ్ (క్లాస్ )కూడా చెప్పడం లేదు. పలువురు టీచర్లు కూడా మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్లి ఒంటిగంటపైన తిరిగి వస్తున్నారు. మధ్యాహ్న భోజనం గిన్నెలను విద్యార్థులతో మోయిస్తున్నారు. మరుగుదొడ్లు కూడా కంపు కొడుతున్నాయి. జిల్లా కేంద్రంలో పాత ఊరు లో మార్కెట్ పక్కన ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 2 లో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు వందలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. అక్కడ దాదాపు 27 మంది టీచర్లు పనిచేస్తున్నారు. ఆ పాఠశాల హెచ్ఎం కు ప్రభుత్వం 2024 మే లో బుక్కరాయసముద్రం ఎంఈఓ1 గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రతిరోజు హెచ్ఎం ఒక పిరియడ్ (క్లాస్) చెప్పాలని ప్రభుత్వ నిబంధన ఉంది. అయితే ఆ హెచ్ ఎం కు ఎంఈఓ1 గా అదనపు బాధ్యతలు అప్పగించినప్పటి నుండి ఇప్పటివరకు పాఠశాలకు వస్తున్నారు. కానీ ఒక్కరోజు కూడా పిరియడ్ ( క్లాస్) చెప్పడం లేదని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ నిబంధన ప్రకారంగా ఉదయం పాఠశాలకు వచ్చిన టీచర్లు సాయంత్రం వరకు పాఠశాల ఆవరణంలోనే ఉండాలి. మధ్యాహ్న భోజనానికి ఇంటికి వెళ్ళకూడదు. కానీ గత కొన్నేలుగా పలువురు టీచర్లు ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం తినడానికి ఇంటికి వెళుతున్నారు. తిరిగి ఒంటిగంటపైన పాఠశాలలకు వస్తున్నారు. అంతేకాకుండా మధ్యాహ్నం భోజనం గిన్నెలను పలువురు విద్యార్థులతో మోయిస్తున్నారు. మరుగుదొడ్లు కూడా సక్రమంగా శుభ్రం చేయకపోవడం వలన కంపు కొడుతున్నాయి. అందులో పలు పరికరాలు విరిగిపోయాయి. ఈ విషయము హెచ్ఎం కి తెలిసిన కూడా తనకు అదనంగా ఎంఈఓ బాధ్యతలు ఇచ్చారని చెప్పి కొద్దిసేపు పాఠశాలలో ఉండి తిరిగి వెళ్ళిపోతున్నారని అక్కడ పని చేస్తున్న కొందరు ఉపాధ్యాయులు వాపోతున్నారు. హెచ్ఎం ఉన్నప్పటికీ మరొకరికి బాధ్యతలు: ప్రతి ఏడాది వేసవిలో నిర్వహించే టిటిసి 40 రోజుల శిక్షణ ను అనంతపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 2 లోని నిర్వహిస్తున్నారు. అప్పుడు ఈ శిక్షణ బాధ్యతలను అదే పాఠశాల హెచ్ఎం కి అప్పగించేవారు. అయితే తాజాగా ఏడాది మే ఒకటి నుండి జూన్ 11 వరకు జరిగిన టిటిసి శిక్షణ పర్యవేక్షణ బాధ్యతలను ఆ పాఠశాల హెచ్ఎం కు అప్పగించాలి. లేదా అక్కడ పని చేస్తున్న ఒక టీచర్ కు అప్పగించాలి. కానీ నార్పల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం గా పనిచేస్తున్న రవికుమార్ పెద్దవడుగూరు ఎంఈఓ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ ఆయనకి శిక్షణ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించడం గమనార్హం. ఆయన శిక్షణ కాలంలో అటు పాఠశాలకు, ఇటు మండలానికి వెళ్లకుండా కేవలం శిక్షణ కేంద్రంలో మాత్రమే ఉండిపోయారు. విచారించి చర్యలు తీసుకుంటాం: ఇన్ ఛార్జ్ డీఈఓ శ్రీనివాసరావు అనంతపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 2 లో పలువురు టీచర్లు ప్రతిరోజు మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్తున్నారని, హెచ్ఎం కూడా ఒక్క పిరియడ్ కూడా చెప్పడం లేదని, విద్యార్థులతో భోజనం గిన్నెలు మోయిస్తున్నారని, మరుగుదొడ్లు కూడా కంపు కొడుతున్నాయని, అందులో కొన్ని పరికరాలు కూడా విరిగిపోయాయని, ఈ విషయాలు హెచ్ఎం కు తెలిసిన పట్టించుకోవడంలేదనే విషయాలు నా దృష్టికి వచ్చాయి. వీటి పైన విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.

# కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని లీజుకు జిల్లా టీడీపీ కార్యాలయానికి కేటాయింపు

**- ఆయిల్ ఫెడ్ స్థలాన్ని 66 ఏళ్ల లీజుకు రెండు ఎకరాలు కేటాయింపు**
**- ఎకరాకు లీజు ఏడాదికి రూ.1000 మాత్రమే..!**
**- నారాయణపురం వద్ద నేషనల్ హైవేకు ఆనుకునే ప్రభుత్వ స్థలం కేటాయింపు**



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Agricultural Marketing Department - Allotment of 2.00 Acres of APOILFED land located at Narayanapuram Village, Anantapuram Urban, Ananthapuramu District on long lease basis for Construction of Telugu Desam Party District office - Orders - Issued.

AGRICULTURE & COOPERATION (MKTG.III) DEPARTMENT

G.O.Ms.No:38. Dated:14.07.2026.
Read:

From the VC&MD, APOILFED, Vijayawada, Lr.No.APOILFED/FU/ATP/ADMN/2018-19/7232, dt:25.05.2026.

ORDER:

In the reference read above, the Vice Chairman & Managing Director, Andhra Pradesh Oilseeds Growers' Federation Ltd., (APOILFED), Vijayawada has requested the Government for appropriate orders on the request of the District Collector, Ananthapuramu, for allotment land in Sy.No.211-2A1 extent 0.81 Acres and Sy.No.211-1A2 extent 1.19 Acres, total 2.00 Acres at Narayanapuram Village, Anantapuramu Urban, Anathapuramu District, which is under the disposal of APOILFED, on long lease basis for construction of Telugu Desam party District office.

2. The Government after careful examination, hereby issued orders for allotment of land at Sy.No.211-2A1 extent 0.81 Acres and Sy.No.211-1A2 extent 1.19 Acres, total 2.00 Acres at Narayanapuram Village, Anantapuramu Urban, Ananthapuramu District which is under the disposal of APOILFED, for construction of Telugu Desam party District office, on lease basis for a period of (66) years, on payment of lease rent of Rs.1,000/- per acre per annum as per G.O.Ms.No.340, Revenue (Assign-I) Department, dated:21.07.2016 read with G.O.Ms.No.282, Revenue(Lands-I) Department, dated:15.05.2026 subject to the following conditions in addition to the normal conditions under Board Standing Orders:-



టిడిపి కార్యాలయానికి కేటాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు , టిడిపి పార్టీ జెండా

**అనంతపురం, జులై 14 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా కేంద్రంలో జాతీయ రహదారిని ఆనుకుని నారాయణపురం వద్ద కోట్లు విలువ చేసే ఆయిల్ ఫెడ్ స్థలంలో రెండు ఎకరాలను టిడిపి కార్యాలయం నిర్మాణానికి 66 ఏళ్ల లీజ్‌కింద రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎకరాకు రూ.1000 లీజు ప్రకారం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. జీఓ ఎంఎస్ నెంబర్ 38 కింద ఈ నెల 14వ తేదిన రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్ అఫిస్యో స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆయిల్ సీడ్స్ గ్రోవెడ్స్ ఫెడరేషన్ లిమిటెడ్ (ఏపి ఆయిల్ ఫెడ్) కార్యాలయం అనంతపురంలో జాతీయ రహదారి పక్కన ఉంది. ఎన్నో ఏళ్లు ఆ కార్యాలయం తరుపున రైతులతో వేరుశనగ విత్తనాలు కొనుగోలు చేయడం, ఆయిల్ ఉత్పత్తి చేయడంలో గుర్తింపు వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయిల్ ఫెడ్‌కు మంచి గుర్తింపు ఉండేది. అయితే కాల క్రమేనా, ఆయిల్ ఫెడ్ వ్యవహార శైలి, సరిగా లేకపోవడం, అవినీతి అక్రమాలు ఎక్కువ కావడం తదితర కారణాల వల్ల ఆయిల్ ఫెడ్ కార్యాలయం కొన్నేళ్లుగా మూత పడిందని చెప్పవచ్చు. గతంలో ఆయిల్ ఫెడ్ స్థలాలను అమ్మకాలు చేస్తారని వార్తలువచ్చాయి. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనంతపురంలో ఆయిల్ ఫెడ్ స్థలంలో రెండు ఎకరాలను టీడీపీ జిల్లా కార్యాలయం కోసం దీర్ఘకాలిక లీజు కింద కేటాయిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేయడం విశేషం. సర్వే నెంబర్ 211-2ఎ కింద 0.81 ఎకరాలు, సర్వే నెంబర్ 211-ఎ2 కింద 1.19 ఎకరాలు కలిపి రెండు ఎకరాలను అనంతపురం అర్బన్ లోని నారాయణ పురం గ్రామం వద్ద ఆయిల్ ఫెడ్ స్థలాలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. జిల్లా టిడిపి కార్యాలయం నిర్మాణం కోసం 66 ఏళ్ల పాటు పర్మినెంట్ లీజు, ఎకరా రూ.1000 లీజుతో కేటాయిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2016 సంవత్సరం జులై 21వ తేదిన రెవెన్యూ శాఖ జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 340 ప్రకారం, 2026 సంవత్సరం మే 15వ తేదిన రెవెన్యూ శాఖ కింద జీఓ ఎంఎస్ నెంబర్ 282ప్రకారం ఈస్థలాన్ని లీజుకింద కేటాయించి నట్లు జీవోలో పేర్కొన్నారు. కోట్లు విలువ చేసే స్థలాన్ని నగరం నడి బొడ్డున జాతీయ రహదారికి ఆనుకుని రెండు ఎకరాల స్థలాన్ని జిల్లా టిడిపి కార్యాలయానికి కేటాయించడం విమర్శలకు తావిస్తోంది. ఇదే విధంగా రాష్ట్రంలో మరికొన్ని ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ స్థలాలను లీజు కింద టిడిపి కార్యాలయానికి యిచ్చినట్లు తెలియవచ్చింది. ఈ విధంగా ఎంతో విలువైన స్థలాలను పార్టీ కార్యాలయాలకు కేటాయిస్తూ పోవడం ఎంత వరకు సబబని జనం నుంచి ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.




అనంతపురంలోని తపోవనంలో జాతీయ రహదారి పక్కన ఆయిల్ పెడ్ స్థలం

# ఎస్ఐఆర్ కు ఈనెల 24వతేదీ వరకు గడువు పొడిగింపు

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్**

**అనంతపురం కలెక్టరేట్ జులై 14 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి ఈనెల 24వ తేదీ వరకు గడువు పొడిగింపు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.భారత ఎన్నికల సంఘం ప్రత్యేక విస్తృత సవరణ షెడ్యూల్‌ను సవరించిందని తెలిపారు. ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా 15.06.2026 నుండి 24.07.2026 వరకు బిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు చేయడం జరుగుతుందని, 24.07.2026 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ/పునః అమరిక, 31.07.2026న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం, 31.07.2026 నుండి 30.08.2026 వరకు క్లెయిమ్, అభ్యంతరాలను దాఖలుచేయడానికి కాలపరిమితిఉందని, 31.07.2026నుండి 28.09. 2026 వరకు నోటీసు దశ/క్లెయిమ్‌లు , అభ్యంతరాల పరిష్కారం చేయడం, 03.10.2026న చివరిప్రచురణ ఉంటుందనితెలిపారు. సవరించిన షెడ్యూ ల్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని, రాజకీయ పార్టీలకు కూడా సవరించిన షెడ్యూల్ గురించి లిఖితపూర్వకంగా తెలియజేయాలని తెలిపారు.

# ఎస్ఐఆర్ గడువు పెంచారు.. ప్రతి ఒక్కరూ గమనించాలి

**- మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలకు పరిటాల సునీత ఆదేశం**
**- బుధవారం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని సూచన**
**- అభివృద్ధి, ఎస్ఐఆర్ ప్రధానాంశాలుగా ఉండాలన్న సునీత**

**అనంతపురం, జులై 14 ప్రభాతవార్త బ్యూరో**



ఎమ్మెల్యే పరిటాల సునీత

ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణ గడువు పెంచిన నేపథ్యంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు ప్రత్యేకంగా ఆ అంశంపై దృష్టి సారించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బుధవారం రోజు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించాలని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు వారి మండల స్థాయిలో పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. యూనిట్, గ్రామం, పోలింగ్ బూత్ స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ పరంగా చేపట్టాల్సిన అంశాలపై చర్చించి అవసరమైన తీర్మానాలు చేయాలన్నారు. అక్కడ తీర్మానం చేసిన అంశాలను మై టీడీపీ యాప్‌లో నమోదు చేయాలన్నారు. యాప్‌లో అప్లోడ్ చేయకపోతే సమావేశం జరిగినట్లు పార్టీ పరిగణనలోకి తీసుకోదని స్పష్టం చేశారు. అభివృద్ధి అంశాలతో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి ఈ సమావేశంలో చర్చించాలన్నారు. ఈనెల 14వ తేదికి గడువు ముగిసినప్పటికీ ఎన్నికల కమిషన్ రాష్ట్రంలో గడువు పెంచిందన్నారు. ఈనెల 24వరకు బీఎల్ఓలు ఎన్యూమరేషన్ ఫామ్‌లు తీసుకుంటారన్నారు. ఇంకా ఎవరైనా ఎన్యూమరేషన్ ఫామ్‌లు ఇవ్వకపోతే.. బీఎల్ఏలు వారి ఇళ్లకు వెళ్లి సేకరించాలన్నారు. దీనిని క్లస్టర్, మండల ఇన్ ఛార్జిలు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# రవితేజ మృతదేహానికి అంత్యక్రియలు

## శోకసంద్రంలో కుటుంబీకులు



మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య తదితరులు

**హిందూపురం జులై 14 ప్రభాతవార్త**

విహారయాత్రకు వియాత్నం దేశం వెళ్లి పడవ ప్రమాదంలో దుర్మరణం చెందిన హిందూపురం వాసి రవితేజ మృతదేహం మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇక్కడికి చేరుకుంది. వియత్నం నుంచి న్యూఢిల్లీకి సోమవారం బోటు ప్రమాదంలో చనిపోయిన వారి మృతదేహాలు వచ్చాయి. తదుపరి మంగళవారం ఉదయం న్యూఢిల్లీ నుంచి హైదరాబాద్ కు చేరుకోగా ప్రత్యేక అంబులెన్స్ వాహనంలో రోడ్డుమార్గం నందు ఇక్కడికి తీసుకొచ్చారు. స్థానిక టీచర్స్ కాలనీలోని నివాసానికి మృతదేహం చేరుకోగానే భార్య, ఇద్దరు కుమార్తెలు, తల్లి గుండెలు పగిలేలా రోదించారు. వారి రోదనలను చూసిన ప్రజలు చలించిపోయారు. 40 ఏళ్ల వయసులోనే మృత్యువాత పడడం అత్యంత బాధాకరమైనదని కుటుంబీకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో లక్కీ మొబైల్ షాపును నిర్వహించిన రవితేజ లావా కంపెనీకి చెందిన మొబైల్ ఫోన్లను రికార్డు స్థాయిలో విక్రయించడంతో వియత్నం టూర్ కు సెలక్ట్ అయి అక్కడికి వెళ్లిన మూడో రోజే మృత్యువాత పడడం తెలిసిందే. కాగా లావా కంపెనీ ప్రతినిధులు రవితేజ కుటుంబానికి రూ. 25 లక్షలు పరిహారంగా ప్రకటించారు. సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో స్నేహితులు, ప్రజలు తరలివచ్చారు.

# ఈనెల 24 వరకు ఎస్ఐఆర్ పొడిగింపుజిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 14, ప్రభాతవార్త ప్రతినిధి**



జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని ఈనెల 24 వరకు పొడిగించినట్లుగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు అందాయని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ ద్వారా అందిన ఆదేశాల మేరకు జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో పనిచేస్తున్న సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు. పొడిగింపబడిన తేదీని దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని జిల్లా ప్రజలను కలెక్టర్ కోరారు.

# అంగన్‌వాడీలు, పాఠశాలల్లో నాణ్యత లేని ఆహారం సరఫరా చేస్తే కఠిన చర్యలు

**- రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఇ.లక్ష్మీరెడ్డి - మోడల్ అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలల విస్తృత తనిఖీ**
**- నిబంధనలు ఉల్లంఘించిన అధికారులు, సరఫరాదారులకు షోకాజ్ నోటీసులు**




భోజన నాణ్యతను పరిశీలిస్తున్న ఇ.లక్ష్మీరెడ్డి , రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

**అమడగూరు, జూలై 14 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంపూర్ణ పోషణ మరియు మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర ఆహార కమిషన్ గౌరవ సభ్యులు ఇ.లక్ష్మీరెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన మోడల్ అంగన్‌వాడీ కేంద్రంతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను మరియు లబ్ధిదారులకు అందుతున్న పౌష్టికాహార నాణ్యతను నిశితంగా పరిశీలించారు. మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కమిషన్‌సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులకు పంపిణీ చేయాల్సిన కోడిగుడ్లపై కలరింగ్(ముద్ర) లేకపోవడాన్ని ఆయన గుర్తించారు. సరఫరాచేస్తున్న కోడిగుడ్లబరువు, నాణ్యత కూడా ప్రభుత్వనిర్దేశిత ప్రమాణాల ప్రకారం లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి నాణ్యత లేని గుడ్లు సరఫరా చేసిన ఎగ్ వెండర్‌కు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అనంతరం ఆమడగూరులోని ఏపి మోడల్ స్కూల్‌ను సందర్శించిన లక్ష్మీరెడ్డి అక్కడ కూడా లోపాలను గుర్తించారు. గడిచిన రెండేళ్లుగా ఇక్కడ కలరింగ్ (ముద్ర) లేని కోడిగుడ్లనే సరఫరా చేస్తున్నట్లు ఆయన గుర్తించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం కనీస పోషక పదార్థాలు పాటించడం లేదని, స్టాక్ రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించడం లేదని తేలింది. ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన స్కూల్ ప్రిన్సిపాల్ ఇన్‌ఛార్జ్‌కు, స్టోర్ ఇన్‌ఛార్జ్ తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

**ఆమడగూరు జెడ్‌పి హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన తనిఖీ :**

ఆమడగూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనపథకాన్ని తనిఖీచేయగా అక్కడ కూడా నిబంధనల ఉల్లంఘనలు బయటపడ్డాయి. ప్రభుత్వ నిబంధనలప్రకారం ప్రతిరోజూ అందించాల్సిన కోడిగుడ్లను వారానికి కేవలం 2 సార్లు మాత్రమే సరఫర చెస్తున్నట్లు ఆయన పరిశీలనలో తేలింది. పాఠశాలలో ముద్రలేని కోడిగుడ్లు ఉండటాన్ని గమనించి,వాటిస్థానంలోతక్షణమే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముద్రఉన్న గుడ్లను మార్చిడి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనంలో కనీస నాణ్యతప్రమాణాలు పాటించనందుకు గాను జిల్లా విద్యాశాఖాధికారితో మాట్లాడి, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా శాఖాధికారికు విచారణ జరిపి తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో డిఎస్ఓ వంశీకృష్ణరెడ్డి, సివిల్ సప్లైస్ డిఎం రాజునాయక్, ఐసిడిఎస్ పిడి ప్రమీల, ఎండీఎం ఎడి వినయ్, బిసి సంక్షేమ అధికారి రాజేంద్రకుమార్‌రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి మోహన్‌రామ్, మండల తహశీల్దార్ మారుతిప్రకాష్, ఎంఈఓలు జిలాన్‌బాష, సంపూర్ణ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యువ క్రీడా కారులు కదిరి ఖ్యాతిని దేశ వ్యాప్తంగా చాటాలి



క్రీడా కారులను అభినందిస్తున్న ఎస్పీ, జెసి, ఎమ్మెల్యే

**కదిరి, జులై 14 ప్రభాతవార్త**

యువ క్రీడా కారులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబర్చి కదిరి ఖ్యాతిని దేశ వ్యాప్తంగా చాటాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కదిరి నియోజకవర్గానికి చెందిన జాతీయ స్థాయి యువ బ్యాడ్మింటన్ క్రీడా కారులు కాటం ఈశ్వర్‌సాయి, హర్షిత వెంకట సాయి, మురారి వెంకట్‌లకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా అభినందన సభ స్థానిక సిఆర్‌సి క్లబ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిలా లెస్పీ సతీష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, బ్యాడ్మింటన్ అసోషియేషన్ అధ్యక్షులు బుగ్గయ్య చౌదరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం కంటే ముందుగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడా కారులతో కలిసి మువ ్వన్నెల జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్రీడా కారులకు మెమెంటోలు అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కళావతి, డిఎస్పీ శివనారాయణస్వామి, కమిషనర్ అజయ్‌కుమార్, తహశీల్దారు రెడ్డి శేఖర్, క్రీడాకారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టని మేజర్ పంచాయతీ..?!

**- ఏడాదిన్నర కాలంగా గడుస్తున్నా ఫాగింగ్ చర్యల ఊసేలేదు - ఉరవకొండ పట్టణంలో అధికమవుతున్న దోమల బెడద - మలేరియా జ్వరాల బారినపడి సతమతమవుతున్న పలువురు - 8 నెలలుగా బ్లీచింగ్ పొడర్ సైతం కొనగోలు చేయని దైన్యం - అవగాహన ర్యాలీలతోనే సరిపెట్టుకుంటున్న వైద్య ఆరోగ్యశాఖ**



ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం

**ఉరవకొండ, జూలై 14 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలో దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు అనేకమంది మలేరియా జ్వరాల బారినపడి ఇబ్బందులు పడుతున్నా దోమల నివారణకు ఫాగింగ్ చర్యల ఊసే లేకుండా పోయింది. 40వేల మందికిపైగా జనాభా ఉన్న పట్టణంలో దాదాపు ఏడాదిన్నర కాలంగా ఫాగింగ్‌చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. మేజర్ గ్రామ పంచాయతీ ప్రజల ఆరోగ్యం గురించి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సీజినల్ వ్యాధుల బారిన పడకుండా పారిశుద్ధ్యం మెరుగుపర్చి దోమల నివారణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యతల నుండి పంచాయతీ తప్పించుకొంటోందని వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే... గ్రామ పంచాయతీల విధుల్లో పారిశుద్ధ్య నిర్వహణ ప్రధానమైనది కాగా ప్రతినిత్యం మురుగునీటి కాలువలు, చెత్తా చెదారం శుభ్రం చేయించడం, మురుగు నీటి నిలువ ప్రదేశాల్లో దోమలు, ఈగలు, బ్యాక్టీరియాల వ్యాప్తి జరగకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, దోమల వ్యాప్తి అధికంగా ఉండే సాయం త్రం, రాత్రి సమయాల్లో ఫాగింగ్ చేయించడం లాంటి చర్యలను క్రమం తప్పకుండా చేపట్టాలి. అయితే దాదాపు ఏడాదిన్నర కాలంగా ఉరవకొండ పట్టణంలో ఫాగింగ్ ఊసే లేకుండా పోయింది. దోమలు అధికమై ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేని, శివారు, నూతన కాలనీలలో ప్రజలు మలేరియా జ్వరాల బారిన పడుతున్నా పంచాయతీ పట్టనట్లు వ్యవహరించడంపై విమర్శలు అధికమవుతు న్నాయి. వైద్య ఆరోగ్యశాఖ డెంగ్యూ వ్యతిరేక మాసోత్స వాల పేరుతో డెంగ్యూ, మలేరియా, ఇతర సీజినల్ వ్యాధులపై అవగాహన ర్యాలీలు, సదస్సు లంటూ పదిమందిని పోగుచేసుకొని ప్రచారం చేసుకొంటున్నారుతప్ప దోమల నివారణకై మేజర్ గ్రామ పంచాయతీతో కలిసి ఫాగింగ్ చర్యలు చేపట్టకుండా మమా అనిపిస్తూ వస్తుండటం విశేషం. ప్రభుత్వం దోమల నివారణకు సరఫరా చేస్తున్న మందులు ఎక్కడికెళుతున్నాయన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇళ్లలో ఒక్క క్షణం ఫ్యాన్ ఆగిపోతే దోమల దండయాత్ర మొదలవుతుందని ప్రజలు వాపోతున్నారు. చెత్తా చెదారం తొలగించిన తరువాత, డ్రేనేజీల్లో మురుగును తొలగించిన తరువాత దోమలు, క్రిమికీటకాలు, ఈగలు, దోమలు బ్యాక్టీరియా వ్యాప్తి జరగకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లేవారని అయితే ఇప్పుడు పట్టణంలో ఇప్పుడు బ్లీచింగ్ పౌడర్ వాననేదే లేకుండా పోయిందని మండి పడుతున్నారు. కోటి రూపాయలకు పైగా ఆదాయం ఉన్న మేజర్ గ్రామ పంచాయతీ అక్కడక్కగా బ్లీచింగ్ పౌడర్ స్థానంలో అప్పుడప్పుడు పొడి సున్నం చల్లించి చేతులు దులుపుకొంటోందని వాపోతున్నారు. పంచాయతీకు పాలకవర్గం లేకపోవడం కూడా వెలతిగానే కనిపిస్తోంది. మురుగునీరు నిలబడే కుంటలు తదితర ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్, దోమల మందుల పిచికారి చేయించడం లేదని దీంతో దోమల వ్యాప్తి అధికమైందని వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ సమన్వయం చేసుకోవడంలో విఫలమవుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. మేజర్ గ్రామ పంచాయతీ ఇప్పటికైనా స్పందించి పట్టణంలోని 20 వార్డుల పరిధిలో ప్రత్యేక కార్యచరణ ద్వారా దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు చేపట్టడంతోపాటు బ్లీచింగ్ పౌడర్‌ను తక్షణం కొనగోలు చేయాల్సి ఉంది.



మలేరియాను కలుగచేసే దోమలు

# అగళిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభం



పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న ఏవో నాయకులు

**అగళి జూలై 14 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అగళి మండలంలోని అగిళి పంచాయతీలో రామాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రారంభించడం జరిగింది. ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు ప్రీ మాన్ సూన్ డ్రైసోయింగ్, (పిఎండిఎస్) పెల్లటైజేషన్ గురించి పూర్తిగా అవగాహన కల్పిస్తూ అదే విధంగా క్షేత్ర సందర్శన చేసి పియండియస్ ఏ విధంగా వేసుకోవాలి దాని యొక్క ఉపయోగాలు కూడా పూర్తిగా వివరించడం జరిగింది. అలాగే, పంటల బీమా, ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని, ఎల్ నినో ప్రభావంను అధిగమించే విధంగా తక్కువ నీటితో సాగయ్యే పంటల సాగు చేయాలని, రైతులు ఏపీ ఎయిమ్స్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, పెండింగ్ ఉన్న రైతులు ఏపీ ఎఫ్ఆర్ ఫార్మర్ ఐడి కూడా చేసుకోవాలని రైతులకు చాలా వివరంగా తెలియజేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి, మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబించి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కెంచు యాదవ్, శివరాములు నాయకులు రమేష్, మాజీ ప్రధాన కార్యదర్శిజయప్ప, ఇతర ప్రజాప్రతినిధులు రైతులు ప్రకృతి వ్యవసాయ, రైతు సేవా కేంద్ర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజకీయ టీచర్...!

## పాఠశాల విధులు పక్కన పెట్టి.. రాజకీయాలకు ప్రాధాన్యం

### కంబదూరు మండలంలో రాజకీయ నాయకుడి అవతారమెత్తిన ప్రభుత్వ టీచర్?



**కంబదూరు, జూలై 14, ప్రభాతవార్త**

కంబదూరు మండలంలో ఓ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఇటీవలి కాలంలో రాజకీయ కార్యకలాపాలతో బిజీగా మారాడు. విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన సమయంలో రాజకీయ సమావేశాలు, పార్టీ కార్యక్రమాలు, నాయకుల వెంట తిరగడమే అతని ప్రధాన పనిగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయ వృత్తిని పక్కనపెట్టి రాజకీయ అవతారం ఎత్తి పాఠశాలకు సమయానికి రాకపోవడం, తరగతులు సరిగా నిర్వహించకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు.గ్రామంలో జరిగే ప్రతి రాజకీయ కార్యక్రమంలో ఈ టీచర్ ముందుండి పాల్గొనడం, సోషల్ మీడియా వేదికగా చర్చనీయాంశంగా మారింది. ఆ టీచర్ కు రాజకీయ పార్టీల బలం పుష్కలంగా ఉండడంతో అతనిపై చర్యలు తీసుకునేందుకు విద్యాశాఖ అధికారులు వెనకడుగు వేస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తికే ఆ టీచర్ కళంకము తెస్తున్నాడని బలంగా ఆరోపణకు వినిపిస్తున్నాయి.విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నప్పటికీ అధికారుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, పాఠశాల విధులకు ప్రాధాన్యం ఇచ్చేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా మహాదేవప్పస్వామికి ఆషాడం అమావాస్య పూజలు



మహాదేవస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న కాపు రామచంద్రారెడ్డి

**డి.హిరేహాళ్ జులై 14 ప్రభాతవార్త**

రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఓ బి సి యువ మోర్చా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, కాపు రామచంద్రారెడ్డి తన అన్యాయులతో కలిసి మహాదేవప్పస్వామి ఆలయంలో ఆషాడం అమావాస్య పూజలు ఘనంగా చేయించారు. మంగళవారం ఆయన బళ్లారి పట్టణం అల్లిపురం మహదేవస్వామి ఆలయంలో ఆయన తన ముఖ్య అనుచరులు వన్నూరుస్వామి, సంగనకల్లు బసవరాజ్, రాళ్ల తిమ్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ నాయకుడు ఖాసింపీర తదితరులతో కలిసి మహాదేవ స్వామివారికి కాపు ప్రత్యేక పూజలు చేయించారు. స్వామివారికి ఆయన తన అన్యాలతో కలిసి కుంకుమార్చన తదితర పూజలు చేయించి మహామంగళహారతి అనంతర తీర్థ ప్రసాదాలు అందుకుని స్వామివారికి మొక్కలు తెచ్చుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆయనతోపాటు నేపాక్షప్ప, కృష్ణమూర్తి, వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్లు అరెస్ట్



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ

**వజ్రకరూరు జూలై 14 ప్రభాతవార్త**

బైక్ పై వెళ్తున్న మహిళలను టార్గెట్ చేసి వారి మెడలో గొలుసులు లాక్కెళ్లే అంతరాష్ట్ర చైన్స్ మాచర్లను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఉరవకొండ సీఐ మహానంది తెలిపారు. వజ్రకరూరు పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మహారాష్ట్రకు చెందిన అమన్ దీపక్ రౌత్ ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలోని ధార్వాడ్ జిల్లాలో నివసిస్తూ అదే రాష్ట్రానికి చెందిన షికారి ఆకాష్ తో కలిసి చిల్లర దొంగతనాలకు పాల్పడుతూ ఉన్నారు. వీరిద్దరూ స్నేహితులు. మద్యం, జూదం లాంటి వ్యసనాలకు బానిసలై డబ్బుల కోసం మహిళలను లక్ష్యంగా చేసుకొని వారి మెడలోని గొలుసులు లాక్కెళ్తుంటారు. రెండు నెలల క్రితం గుంటకల్ పట్టణంలో పామిడి రోడ్డులో కొత్తగా నిర్మించుచున్న నేషనల్ హైవే బ్రిడ్జి వద్ద ఉన్న అమ్మవారి గుడి వద్ద బైక్ పై వెళ్తున్న ఒక మహిళ మెడలో ముస్లిమ్స్ స్మశాన వాటిక వద్ద మోటారు సైకిల్ పై వెనుక వైపు కూర్చొని వెళ్తున్న అనిత అనే మహిళ ను అడ్డగించి వారిని కత్తితో బెదిరించి గొలుసును లాక్కొని వెళ్లారు. మంగళవారం ఇద్దరు నిందితులు కొనకొండ్ల గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ఎన్హెచ్67 ఫ్లైఓవర్ బ్రిడ్జి వైపు పల్సర్ బండి పై వస్తుండగా వజ్రకరూరు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు వారిని ముట్టడించి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి గుంతకల్లు, వజ్రకరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళల మెడలలో దోచుకెళ్లిన బంగారు గొలుసులతో పాటు పల్సర్ బైక్, కత్తిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆభరణాల విలువ సుమారు నాలుగు లక్షల ఎనభై వేల రూపాయలు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో వజ్రకరూరు ఎస్ఐ నాగ స్వామి ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కోసం బొడ్రాయికి పూజలు



బొడ్రాయికి పూజలు చేస్తున్న యువకులు

**వజ్రకరూరు జూలై 14 ప్రభాతవార్త**

మండలంలోని పీసీ ప్యాపిలి గ్రామంలో ని వర్షం కోసం బొడ్రాయికి,శ్రీ కనుమ లింగయ్య స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ముందుగా కనుమ లింగయ్య స్వామికి కుంభం సమర్పించారు. అనంతరం 9 మంది యువకులు బొడ్రాయికి 108 బిందెల తో జలాభిషేకం నిర్వహించారు. వర్షాలు కురిసి పండులు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఎలినినో కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వర్షాల కోసం గ్రామాలలో విరివిగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈనెల 20 నుండి వర్షాలు పడే పరిస్థితులు ఉన్నట్లు శాస్త్రవేత్తలు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

- ఉదయం కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా
- మధ్యాహ్నం అధికారుల నివేదికలతో ముగిసిన సర్వసభ్య సమావేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

**లేపాక్షి, జూలై 14 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం ఉదయం సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో మధ్యాహ్నంకు వాయిదా పడింది. మధ్యాహ్నం ప్రారంభమైన సమావేశానికి నలుగురు ఎంపిటిసిలు హాజరయ్యారు. మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ వాసుదేవరెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల స్థాయి అధికారులు ఆయా శాఖల్లో జరిగిన అభివృద్ధిని సమస్యలను వివరించారు. మండల ఉపాధ్యక్షులు ఆంజనరెడ్డి మాట్లాడుతూ మండలంలో నీటి సమస్య రాకుండా ప్రత్యేక అధికారులతో పాటు కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు నాగరాజు, కుల్లాయప్ప, పిఆర్ ఏఈ అనుమేనాయక్, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు. మండల సార్వసభ్య సమావేశానికి ఎంపిపి, జెడ్పిటిసి గైర్హాజర్ : లేపాక్షిలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపిపి వెంకటరత్నమ్మ, జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు మరికొందరు ఎంపిటిసిలు గైర్హాజరయ్యారు.

# దోమలు పుట్టనివ్వద్దు... డెంగ్యూకు చోటు ఇవ్వద్దు..!

### డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్నసబ్ యూనిట్ 1 అధికారి తిరుపాలయ్య

**శెట్టూరు జూలై 14 ప్రభాతవార్త**

డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా మండలంలోని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం సబ్‌యూనిట్ అధికారి తిరుపాలయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు డెంగ్యూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డెంగ్యూ వ్యాధి నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు ఇంటి తలుపులు, కిటికీలు మూసి ఉంచడంతో పాటు వాటికి మెష్‌లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఇంటిలో దోమతెరలు ఉపయోగించాలని సూచించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. "దోమలు పుట్టకుండా... కుట్టకుండా..." చర్యలు తీసుకోవాలని, దోమల లార్వాను శాశ్వతంగా నిర్మూలించేందుకు ప్రతి శుక్రవారం ఫ్రైడే–డ్రై డేను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్, ఉపాధ్యాయులు సహకారం అందించారు. కార్యక్రమంలో మేల్ అసిస్టెంట్లు మహమ్మద్ గౌస్, నటరాజ్ పాల్గొన్నారు.

# రోగాలొస్తే ఎవరిది బాధ్యత

## ఎన్ని రోజులని లీకేజీ నీరు త్రాగాలి

**కనేకల్లు జులై 14 ప్రభాతవార్త**



త్రాగునీరు పైపులు లీకేజీ

కణేకల్ పట్టణంలోని బండేమోల ఏరియాలో ముత్యాలరాజు హోటల్ సమీపంలో ప్రక్కనే తాగునీటి పైపు పగిలిపోవడంతో గత కొన్ని రోజులుగా నీరు లీకై రోడ్డుపైకి వృథాగా పారుతోంది. పైపు లీకేజీ కారణంగా తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై ఇప్పటికే సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అయినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల కాలనీవాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ విలువైన తాగునీరు వృథా అవుతుండటంతో పాటు ప్రజారోగ్యానికి కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి లీకేజీని మరమ్మత్తు చేసి, తాగునీటి వృథాను అరికట్టి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు, గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# జూలై 19న మెగా ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరం

### శంకర కంటి ఆసుపత్రి వైద్యుల సేవలు - అర్హులకు ఉచిత ఆపరేషన్లు, కంటి అద్దాలు

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిరోటరీ క్లబ్, ఆత్మీయ ట్రస్ట్ ప్రతినిధులు



ఉచిత కంటి ఆపరేషన్ల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రోటరీ క్లబ్, ఆత్మీయ ట్రస్ట్ ప్రతినిధులు

**ధర్మవరం టౌన్, జూలై 14 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన నేత్ర వైద్యం అందించాలనే లక్ష్యంతో రోటరీ క్లబ్ ధర్మవరం మిడ్‌టౌన్ మరియు ఆత్మీయ ట్రస్ట్, ధర్మవరం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ (ఆదివారం) భారీ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ శిబిరం జరుగుతుందని వెల్లడించారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు జర్రీ పోతుల వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యుల దాతృత్వంతో ఈ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో బెంగళూరులోని శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో అర్హులైన రోగులకు ఉచిత కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచిత కంటి అద్దాలు కూడా అందజేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ధర్మవరంలోని సాంస్కృతిక మండలిలో నిర్వహించిన కార్యక్రమంలో శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రతినిధులు జయసింహ, సోలిగాళ్ల వెంకటేశు, నరేంద్రరెడ్డి మరియు ఆత్మీయ ట్రస్ట్ ప్రతినిధులు రామిరెడ్డి, శెట్టిపిజయచంద్రారెడ్డి, హిదాయతుల్లా మాట్లాడుతూ.... కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన చూపును పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, క్లబ్ కార్యదర్శి చంద్రశేఖర్, ట్రెజరర్ పెద్దారెడ్డి, యూటీఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, అమర్ నారాయణరెడ్డి, మేరీవరకుమారి, నాగేంద్రమ్మ, జింక హరికృష్ణ, హెచ్. రామాంజనేయులు, ఎం. రాంప్రసాద్, బిల్లే రామాంజనేయులు, పూజారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి రూ. 2 లక్షలు విరాళం

### సేవా కార్యక్రమాల్లో శ్రీనివాసులు



శ్రీనివాసులును సత్కరిస్తున్న దృశ్యం

**హిందూపురం జులై 14 ప్రభాతవార్త**

మండలంలోని తుంగేపల్లి గ్రామంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన సత్యమ్మ దేవాలయం నిర్మాణానికి ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం నాయకులు శ్రీనివాసులు గౌడ్ రూ. 2 లక్షలు విరాళంగా అందజేశారు. ఎస్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఈ ఆలయం చాలాకాలంగా దాతల సహకారం లేక పనులు ఆగిపోయాయి. విషయం తెలుసుకున్న శ్రీనివాసులు అక్కడికి వెళ్లి ఈ మేరకు విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులను ఘనంగా సన్మానించారు. హనుమేపల్లెలో శ్రీ ఆంజనేయస్వామి గుడికి, సంతేబిదనూరులో చంద్రమోళీశ్వర సత్రం, సప్పలమ్మ గుడికి, సంతే బిదనూరు తేరు షెడ్డు నిర్మాణానికి, కొల్హాపురమ్మ గుడికి, హనుమేపల్లి బైలాంజనేయ స్వామి దేవాలయానికి కూడా తన వంతు విరాళాలు అందజేశారు. కాగా పలు దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని శ్రీనివాసులు అందిస్తుండడం అభినందనీయం అని ఆయా కమిటీల ప్రతినిధులు కృతజ్ఞతలు చెప్పారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### నిషా ముక్త భారత్ ర్యాలీలో కమిషనర్



ర్యాలీలో మాట్లాడుతున్న కమిషనర్

**హిందూపురం టౌన్ జులై 14 ప్రభాతవార్త**

అందమైన భవిష్యత్తు కలిగిన యువత చెడు వ్యసనాల బాట పట్టకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో ప్రజాపిత బ్రహ్మకుమారి సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని ప్రారంభించగా అన్ని జిల్లాల్లో యువతలో అవగాహన కలిగించే ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ కమిషనర్ మల్లికార్జున పర్యవేక్షించారు. రహమత్ పురం సర్కిల్ మీదుగా ప్రదర్శన కొనసాగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే యువత ఎక్కువగా ఉండడం భారతదేశానికి ఒక సంపద అని పేర్కొన్నారు. అయితే సిగరెట్, గుట్కా, డ్రగ్స్, గంజాయి మొదలగు చెడు వ్యసనాలకు బానిసై తమ ఆరోగ్యంతో పాటు తమ కుటుంబాలకు కూడా అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ వ్యసనాల వల్ల సంభవించే దుష్ఫలితాలను వివరిస్తూ యువతలో అవగాహన కలిగించేందుకే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎంఇ, డిఇ లు, ఇతర మున్సిపల్ ఉద్యోగులు, బ్రహ్మకుమారిలు ర్యాలీలో పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం



పొలం పిలుస్తుంది కార్యక్రమం దృశ్యం

**బ్రహ్మసముద్రం జూలై 14 ప్రభాతవార్త**

మండలం పరిధిలోని ఎరడికేర గ్రామంలో అగ్రికల్చర్ ఆఫీసర్ గోపాల్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండల రైతు సేవా కేంద్రంలో పంటలు వాటి నిర్వహణ పసల్ బీమా పై అవగాహన కల్పించారు అనంతరం గ్రామంలో రైతులకు వేసుకున్న పంటలు చీడపీడలు వాటి సస్యరక్షణ ఎరువుల వాడకం ప్రత్యామ్నాయ పంటల పై అవగాహన కార్యక్రమం పొలం పిలుస్తుంది నిర్వహించారు రైతుల తమ పొలాలలో పంట మార్పిడి లో భాగంగా పిల్లి పెసర జనము వంటి పచ్చి రొట్టె ఎరువులను వాడుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ లిఖిత రైతులు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంకర్లతో ప్రజలకు తాగునీరు అందించిన పిఓపిఆర్డి



తాగునీరు అందిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం జూలై 14 ప్రభాతవార్త**

మండలంలోని సంతే కొండాపురం గ్రామపంచాయతీ యందు కోనాపురం గ్రామంలోని వర్షం లేని కారణంగా గ్రామ పంచాయతీ రెండు బోర్లు పూర్తిగా నీరు రాకపోవడంతో ప్రజలకు తాగునీరు కొరకు ఇబ్బంది రాకుండా ముందస్తుగా రైతులు దూలప్ప మల్లికార్జున దందేలప్ప సోమశేఖర్ తో మాట్లాడి రెండు ట్రాక్టర్లు ట్యాంకర్ల ద్వారా సుమారుగా ఎనిమిది ట్యాంకర్లు నీరును రోజు విడిచి రోజు ప్రజలు తాగు నీటి కొరకు ఈవోపీఆర్డీ యోగేష్ పాలకవర్గం తాజా మాజా సర్పంచ్ వనిత మల్లి ప్రజలకు తాగు నీటిని టాంకర్ల ద్వారా ఏర్పాటు చేశారు ఈ అవకాశమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియజేయడంతో ప్రజల సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యోగేష్ పంచాయతీ అభివృద్ధి అధికారి అనిత గ్రామ ప్రజలు మల్లి శివప్ప వన్నూరుస్వామి నాగరాజు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై విమర్శలు సరికాదు..

### టీడీపీపై అసత్య ఆరోపణలు మానుకోవాలి : టీడీపీ నేతలు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ మండల నాయకులు

**కళ్యాణదుర్గం, జూలై 14 ప్రభాతవార్త**

గతంలో తమకు సహకరించిన మీడియా సంస్థలను నేడు "పచ్చ మీడియా" అంటూ విమర్శించడం తగదని టీడీపీ మండల నాయకులు విమర్శించారు. సోమవారం కళ్యాణదుర్గం ప్రజావేదికలో బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు, కుందుర్పి మండల అధ్యక్షుడు ధనుంజయ, శెట్టూరు మండల అధ్యక్షుడు టీఆర్ తిప్పేస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జులు ఉమేష్ గౌడ్, బోగేష్ చౌదరి సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ, ఉమామహేశ్వర నాయుడికి తెలుగుదేశం పార్టీ అనేక కీలక పదవులు ఇచ్చి రాజకీయంగా గౌరవించిందని, ఆయన కుటుంబ సభ్యులకు కూడా ప్రజాప్రతినిధి పదవులు కల్పించిందని పేర్కొన్నారు. అలాంటి పార్టీపై నేడు విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. గతంలో సహకరించిన మీడియాను ఇప్పుడు లక్ష్యంగా చేసుకోవడం కూడా సరికాదని అన్నారు. టీఆర్ తిప్పేస్వామి మాట్లాడుతూ, 2024 ఎన్నికలకు ముందు తనకే కాక మరో పదిమందికి కూడా ఎమ్మెల్యే టికెట్లు ఇప్పించే స్థాయిలో తన సోదరుడు ఉన్నారని ఉమామహేశ్వర నాయుడే చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం టీడీపీపై, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుపై చేస్తున్న విమర్శలు రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. పార్టీ, ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ధనుంజయ మాట్లాడుతూ, కళ్యాణదుర్గంలో గతంలో సహకరించిన మీడియాను "పచ్చ మీడియా"గా అభివర్ణించడం సరికాదన్నారు. అలాగే "ప్రశ్న రావణ్" యూట్యూబ్ ఛానల్, ఇంద్రసేన, గమన మధ్య ఉన్న సంబంధాలపై నిజానిజాలు పోలీసుల విచారణలో తేలుతాయని పేర్కొన్నారు. ఈ నెల 17న జరగనున్న విచారణలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు.

# 17 న వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వేలం

### : ఎక్సైజ్ సి ఐ సోమశేఖర్



ఎక్సైజ్ సి ఐ సోమశేఖర్

**కళ్యాణదుర్గం రూరల్ జులై 14 ప్రభాతవార్త**

జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, అనంతపురం వారి అద్వర్యం లో ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్, కళ్యాణదుర్గం నందు వివిధ నేరముల్లో స్వాధీనం చేసుకున్న 4 వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించబడునని ఎక్సైజ్ సి ఐ సోమశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం నందు పాల్గొను వారు వారి యొక్క ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ జిరాక్స్ లు తీసుకొని 17 న వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్, కళ్యాణదుర్గం వద్దకు వచ్చి డిపాజిట్ మూడు వేల రూపాయలు కట్టి ఎంట్రీ పాస్ పొందవలెనని తెలిపారు మరియు వేలంలో తీసుకున్న వాహనాలకు ఆ రోజే మొత్తం డబ్బును మరియు జి ఎస్ టి 18 ను చెల్లించి వాహనాలను తీసుకొని పోవలసిందిగా తెలిపారు. ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రాయదుర్గం అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పోస్టును భర్తీ చేయండి

**రాయదుర్గం జులై 14 ప్రభాతవార్త**



ఫోటో రైట్ అప్ డివైఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న బాబు

రాయదుర్గం అర్బన్ సీఐ పోస్టును వెంటనే భర్తీ చేయాలని వెంకటరమణ మా బాబు కళ్యాణ్ దుర్గం డిఎస్పి ని కోరారు ఈ మేరకు మంగళవారం కళ్లెం దుర్గం డివైఎస్పీ ఆఫీసులో కలిసి వినతి పత్రం అందించారు రాయదుర్గం అర్బన్ సీఐ బదిలీపై వెళ్లి నెల రోజులు కావస్తున్నా. నేటికీ ఆ పోస్టు ఖాళీగా ఉండడం వల్ల ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందుల ను పరిష్కరించి, వెంటనే నూతన సీఐ గారిని నియమించాలని విజ్ఞప్తి. శాంతిభద్రతల సమస్యలు పూర్తిస్థాయి సీఐ లేకపోవడం వల్ల పట్టణంలో రోజువారీ శాంతిభద్రతల పర్యవేక్షణకు ఆటంకం కలుగుతోంది. ప్రజల ఇబ్బందులు పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులు. వివిధ కేసుల పురోగతి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శాంతిభద్రతల సమస్యలు, పెండింగ్ కేసుల విచారణ నెమ్మదించింది. రాయదుర్గం పట్టణ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణను దృష్ట్యా ఉంచుకుని, ఖాళీగా ఉన్న అర్బన్ సీఐ పోస్టులో వెంటనే ఒక సమర్థవంతమైన అధికారిని నియమించాలని కోరుతున్నాము.

# పోలీస్‌స్టేషన్ నుండి నిందితుడు పరార్

**గుత్తి, జులై 14 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో ఓ బేకరీలో చోరికి పాల్పడిన సంఘటనలో పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితుల్లో ఒక మైనర్ బాలుడు పరారీ అయ్యాడు. స్థానిక గాంధీచౌక్ వద్ద పెట్రోల్ బంక్ సమీపంలో రెండు రోజుల క్రితం చోరీ జరిగింది. ఈ ఘటనలో కడపకు చెందిన ఇరువురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.. వారిలో 12 సంవత్సరాల మైనర్ బాలుడు పోలీసుల కళ్ళు గప్పి మంగళవారం పరారీ అయ్యాడు. ఈ వ్యవహారంలో ఎలాంటి స్పందన కానరాలేదు.

## భక్తి శ్రద్ధలతో ఆషాఢ కృష్ణపక్ష, భౌమవతి అమావాస్య పూజలు

**- 2 రోజుల పాటు ఘనంగా జరిగిన పూజాది కార్యక్రమాలు..**



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, జూలై 14 ప్రభాతవార్త బ్యూరో**

ధర్మవరం పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో ఆషాఢ కృష్ణ పక్ష, భౌమవతి అమావాస్య పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగాయి. హిందూ సనాతన ధర్మంలో జూలై నెలలో వచ్చే అమావాస్య అనగా ఆషాఢ అమావాస్యకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. అలాగే మంగళవారం రోజు అమావాస్య రావడంవల్ల దీనిని భౌమవతిఅమావాస్యగా పిలుస్తారు. ఎంతోవిశిష్టతఉన్న అమావాస్య గడియల్లో కాలభైరవునికి విశేష పూజలు నిర్వహించారు. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి ధనుంజయ్ ఆచారి దోష నివారణ పూజలు చేశారు. భైరవున్ని ప్రత్యేకంగా అలంకరించి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి భక్తులచే అభిషేకాలు చేయించారు. ప్రదోషకాలం, అమావాస్యగడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. ధర్మవరం నుంచే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గుమ్మడికాయలపై దీపాలువెలిగించి.. భైరవున్ని స్మరించుకున్నారు. అమావాస్య తరువాత కంకణదారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వద్ద పూజించిన గుమ్మడికాయలను, కొబ్బరికాయల ను, కంకణాలను భక్తులకుఅందజేశారు. ఆతర్వాత భక్తులకు పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి ధనుంజయ ఆచారి మాట్లాడుతూ ఆషాఢ మాసంలో మంగళవారం రోజు అమావాస్య రావడం వల్ల దీనిని భౌమవతి అమావాస్య అనిపిలుస్తారని.. కేవలం జ్యోతిష్యపరంగానే కాకుండా, ఆధ్యాత్మికంగా కూడా ఈ రోజుకు ఎంతో ప్రాముఖ్యం ఉందన్నారు. ప్రధానంగా పితృదేవతల పూజలకు, నదీ స్నానాలకు, మరియు దానధర్మాలకు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారన్నారు. శని దోష నివారణకు ఆలయంలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించినట్టు చెప్పారు.

## చియ్యేడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జూలై 14 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండలం చియ్యేడు,పూలకుంట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఖరీఫ్ 2026 సంబంధించి మంగళవారం మండల వ్యవసాయ అధికారి మరియు ఇన్చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనంతపురం వారు ఏ.వెంకటకుమార్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈకార్యక్రమంలోఏ.వెంకటకుమార్ మాట్లాడుతూ ఇంతవరకు మీగ్రామంలో సాగు చేసిన పంటలకు ఈపంటనమోదు చేసుకోవాల్సిందిగా రైతులకు తెలిపారు. అలాగే సూపర్ ఎలినోన్ ఉండడంవల్ల వర్షపాతం తక్కువగా ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ రైతు సాగు చేసిన ప్రతి పంటలకు పంటలబీమా కూడా చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు.ఇంకా ఎవరైతే పంటలు సాగు చేయలేదు అటువంటి రైతులు స్వల్పకాలిక పంటలైన అలసంద పెసర నువ్వులు ఉలువ కొర్ర మొదలైన పంటలను సాగు చేసుకో వలసిందిగా రైతులకు తెలియజేశారు. అలాగే రైతులు సాగు చేసిన కంది పంటలను పరిశీలించారు.అలాగే మీరు సాగు చేసిన పంటలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బ్యాళ్ళ మురళీకృష్ణ రైతు సేవా కేంద్ర సిబ్బంది భరత్ కుమార్,ప్రశాంతి ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జనసేన పేరుతో వీర మహిళలు భూ ఆక్రమణలు

**అనంతపురం రూరల్, జూలై 14 ప్రభాతవార్త**



పేదల వేసుకున్న గుడిసెల సమీపంలో తిష్ట వేసిన జనసేన వీర మహిళలు

అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయతీ పరిధిలోని టీవీ టవర్ వెనుక కాలనీలో జనసేన పార్టీ పేరు చెప్పుకుంటూ కొందరు మహిళలు భూఆక్రమణలకు పాల్పడ దంకలకలంరేపింది, తాము జనసేన వీర మహిళలమంటూ దేవరకొండ జయమ్మ, వడ్డే అనసూయ, తిరుమల, సరిత తదితరులు స్థానిక స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలో అక్కడి నివాసితులను అసభ్య పదజాలంతో దూషిస్తూ,భయాందోళనలకు గురిచేశారు. పార్టీతో ఎలాంటి సంబంధం లేకపోయినా జనసేన ముసుగులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**అధిష్టానం చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**

సమాజంలో మార్పుకోసం పనిచేస్తామనే జనసేనసిద్ధాంతాలకు భిన్నంగా, సామాన్యుల స్థలాలను ఆక్రమిస్తున్న వారిపై పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, అనంతపురం ఇన్ఛార్జ్ వరుణ్ కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈదౌర్జన్యాల వెనుక ఉండి నడిపిస్తున్న కొందరు స్థానిక జనసేననేతల అసలు స్వరూపాన్నిబయటపెట్టాలని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## గార్లదిన్నె మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్

**గార్లదిన్నె, జూలై 14 ప్రభాతవార్త**

గార్లదిన్నె మండల కేంద్రంలోని ఓబులాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వాతావరణ పరిస్థితులు, పంటల ఎంపిక, బీమా ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.ఎల్నినో ప్రభావం నేపథ్యంలో వరి వంటి తడి పంటలకు దూరంగా ఉండి, కొర్ర, కంది, జొన్న, సజ్జ, ఉలవ వంటి చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు సాగు చేయాలని సూచించారు. పంటల బీమా చేయించుకోవాలని, ప్రకృతి వైపరీత్యాల నష్టాల నుంచి రక్షణ పొందవచ్చనివివరించారు.అలాగే ప్రభుత్వం రాయితీపై అందజేసిన జీలుగపంట, పీఎండిఎస్ ప్రీమాన్సూన్ డ్రైసోయింగ్ విధానంలో సాగు చేసిన పొలాలను పరిశీలించి సాంకేతిక సూచనలు అందించారు. కార్యక్రమంలో ఏఈవో హరి, విహెచ్ఏ నాగలత, విఎస్ ఏ ఉష, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది నందిని, వెంకటరామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## 14వ బెటాలియన్ ఎస్పీకి సన్మానం



14వ బెటాలియన్ ఎస్పీకి సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం క్రైమ్ జూలై 14 ప్రభాతవార్త**

14వ బెటాలియన్ ఎస్పీ ప్రభు కుమార్ జన్మదిన వేడుకలు బుక్కరాయసముద్రం సమీపంలోని 14 వ బెటాలియన్ లో మంగళవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేశవరెడ్డి, డీఎస్పీలు వెంకట శివారెడ్డి, మహబూబ్ బాషా, కర్ణాటక డీఎస్పీ, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు తలారి పెద్దయ్య, ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ దివాకర్ రావు, నాల్గో తరగతి ఉద్యోగులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట చెన్నప్ప పాల్గొన్నారు.

## జూలై 17న పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో యాక్సెంచర్ పూల్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్

**అనంతపురం, జూలై 14 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురంలోని రుద్రంపేట, సనప రోడ్డులో ఉన్న పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రముఖ బహుళజాతి సంస్థ యాక్సెంచర్ ఆధ్వర్యంలో పూల్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ను జూలై 17 (శుక్రవారం) ఉదయం 9.00 గంటలకు నిర్వహిస్తున్నట్లు కళాశాల డీన్ – ప్లేస్మెంట్స్ డా.సి.భాను కిరణ్ తెలిపారు. ఈ నియామక ప్రక్రియకు 2023, 2024, 2025 మరియు 2026 సంవత్సరాల్లో ఉత్తీర్ణులైన ఏదైనా బి.టెక్, ఏదైనా డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ అభ్యర్థులు అర్హులని, ఫ్రెషర్స్తో పాటు గరిష్టంగా నాలుగు సంవత్సరాల అనుభవం ఉన్న అభ్యర్థులు కూడా పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు టెక్నికల్ సపోర్ట్ విభాగంలో రూ.3.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు వార్షిక వేతన ప్యాకేజీ అందించనున్నట్లు తెలిపారు. ఉద్యోగ స్థానం బెంగళూరు అని వెల్లడించారు. అభ్యర్థులకు అద్భుతమైన ఆంగ్ల కమ్యూనికేషన్ నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఎంపిక ప్రక్రియలో హెచ్ఆర్ స్క్రీనింగ్, కమ్యూనికేషన్ అసెస్మెంట్, ఆపరేషన్స్ రౌండ్, ఫైనల్ హెచ్ఆర్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు జూలై 17న ఉదయం 9.00 గంటలకు అవసరమైన విద్యార్హతల ధ్రువపత్రాలు, రెజ్యూమ్ తో నేరుగా పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు కోరారు.

## హక్కుల కోసం ఉపాధ్యాయుల మహాగర్జన



వినతిపత్రం అందజేస్తున్న ఫ్యాప్టో నేతలు

**అనంతపురం న్యూటౌన్, జూలై 14 ప్రభాతవార్త**

రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ ర్యాలీ, కలెక్టరేట్ పికెటింగ్ విజయవంతంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు తరలివచ్చి ప్రభుత్వానికి తమ ఐక్య నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో అనంతపురం జిల్లా చైర్మన్ ఆర్.శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ బి.పురుషోత్తం,జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. ఎన్నికలసందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చినహామీలను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తే రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు మరింత ఉధృతమైన ఉద్యమాలకు సిద్ధంగా ఉంటామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఆర్.శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ బి.పురుషోత్తం, కో చైర్మన్ ఓబులేసు, లింగమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరల్లు కోటేశ్వరప్ప, రమణారెడ్డి, నరేష్ కుమార్, ఫ్యాప్టో కార్యదర్శులు వెంకటరత్నం, అక్కులన్న, కోశాధికారి రెహమాన్, కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, రామాంజనేయులు, రవీంద్ర, మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పెన్షనర్ల సంఘం నాయకులు పెద్దన్న గౌడ్తో పాటు వివిధ ఫ్యాప్టో అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు, మద్దతు తెలియజేసిన ఉపాధ్యాయ సంఘం నాయకులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్నారులకు చిరు సాయం....!

**ఆసుపత్రికి యువ నేత వైద్య పరికరాల వితరణ**



ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలను అందిస్తున్న కార్తీక్ రెడ్డి

**అనంతపురం క్రైమ్ జూలై 14 ప్రభాతవార్త**

చిన్నారులను తన వంతు సాయంగా ఆదుకునేందుకు ఓ యువనేత ముందుకు వచ్చి తన ఉదారతను చాటుకున్నారు. ఉడుతా భక్తిగా వారికి అవసరమయ్యే వైద్యపరికరాలను అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చిన్న పిల్లలకు అవసరమైన వైద్య పరికరాలను ఓబులదేవర చెరువు మండలానికి చెందిన వైఎస్సార్సీపి యువ నాయకులు కార్తీక్ రెడ్డి అందచేశారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడిసి మండలానికి చెందిన వైసీపీ స్టేట్ ఐటి వింగ్ సెక్రటరీ కార్తీక్ రెడ్డి చిన్న పిల్లల స్పెషల్నీడ్చైర్లు, పోర్టబుల్ ట్రక్షన్యంత్రాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, డిప్యూటీ ఆర్ఎంఓ హేమలతలకు మంగళవారం వీటిని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు తమ వంతు సాయం అందించాలన్న సంకల్పంతో నిత్యం ఎందరో వైద్య సేవల కోసం వచ్చే ప్రభుత్వ ఆసుపత్రికి చిన్న పిల్లల స్పెషల్ నీడ్ పరికరాలు అందించామన్నారు. రాబోవు రోజుల్లో సైతం సిఎస్ఆర్ కార్యక్రమం ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్పెషల్ నీడ్ పిల్లలకు అవసరమైన వైద్య పరికరాలను అందించిన కార్తీక్ రెడ్డిని ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, డిప్యూటీ ఆర్ఎంఓ హేమలతలు అభినందించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చౌడేపల్లి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకుడు పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ గ్రంథాల ప్రచారం

**శింగనమల, జూలై 14 ప్రభాతవార్త**



త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ గ్రంథాల ప్రచారం చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని లోలూరు మదిరేపల్లి, రఘునాథపురం, ఆకులేడు గ్రామాల్లో మంగళవారం ఈ నెల 29వ తేది రానున్న గురుపౌర్ణమి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందు జ్ఞాన వేదిక అనంతపురం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ సంఘాల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక అనంతపురం కమిటీ అధ్యక్షులు, సభ్యులు మల్లికార్జున, సూర్య నారాయణరెడ్డి, నాగిరెడ్డి, యువశేఖర్, నాగేశ్వరి, నరేష్, చిరంజీవి, ఆదెమ్మ, లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.

## బెలుగుప్ప గ్రామంలో పొలం పిలుస్తోంది



**బెలుగుప్ప జూలై 14ప్రభాత వార్త**

బెలుగుప్పలో ఎంపీడీవో కార్యాలయం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి సాలు రెడ్డి , సహాయం వ్యవసాయ సంచాలకులు ఎల్లప్ప హాజరై ఖరీఫ్ పంట కాలమునందు రైతులు సాగు చేసిన వివిధ పంటలు,ఆ పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు గురించి వివరించడం జరిగినది. ప్రస్తుత ఎల్నినో ప్రభావం వివిధపంటలపై ఏవిధంగా ఉంటుందో, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగినది. బెట్ట పరిస్థితులను తట్టుకునేగుణం ఉన్నదికాబట్టి రైతులు ఎవరుఎలాంటిఆందోళన చెందవలసిన పరిస్థితి లేదని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. యూరియా,డి ఏ పి అంటే ఎరువులపై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై అందిస్తున్నారని, ఆ ఎరువులను అవసరం ఉన్న మేరకే ప్రతి పంటకు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏపీఐఎంఎస్ యాప్ ద్వారా అన్ని రైతు సేవ కేంద్రాలు, పిఎసిఎస్లు, అన్ని ఎరువులదుకాణాల నందు యూరియా,డిఏపీలను అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లాలో ఎక్కడైనా కూడా ఈ ఎరువులను తీసుకోవచ్చు అనితెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ కాలంలో వేసిన వివిధ పంటలకు వాతావరణ బీమా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వంటి బీమా పథకాలను అందుబాటులో ఉంచడం జరిగినదని రైతులు ప్రతి ఒక్కరూ వారి పంటకు ప్రీమియం చెల్లించి బీమా పొందవలెనని సూచించారు. అనంతరం రైతులతో కలిసి కంది పంటను పరిశీలించి తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు సూచించారు. ప్రతి ఒక రైతు విధిగా వారు సాగుచేసిన పంటను ఈ క్రాప్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ క్రాప్ నందు నమోదు అయిన రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా అందించే ఏపథకాలైనా అమలు అవుతాయన్నారు.త్వరలో రైతులకు వ్యవసాయ పరికరాలు కూడా అందించడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పెద్దతిప్పయ్య, మల్లికార్జున, సింగిల్విండో అధ్యక్షులు కెంచిరాముడు, ఆవులన్న మాజీసర్పంచ్ రామ్మోహన్, మండలవ్యవసాయఅధికారి పృథ్విసాగర్, జిల్లా వ్యవసాయ కార్యాలయం వ్యవసాయ అధికారి రాకేష్ నాయక్, వ్యవసాయ శాఖ సిబ్బంది నాగమణి, శ్రీదేవి ,రజిత పశుసంవర్ధక శాఖ సిబ్బంది అనిల్, రైతులు పాల్గొన్నారు.

## పశుగ్రాస పెంపకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాముఖ్యత

**- ఎంపీపీ దాసరి సునీత**



పశుగ్రాస వారోత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ సునీత,అధికారులు

**బుక్కరాయసముద్రం జూలై 14 ప్రభాతవార్త**

పశుగ్రాసపెంపకానికి కేంద్రరాష్ట్రప్రభుత్వాలు అధిక ప్రాముఖ్యతనిస్తున్నాయని ఎంపీపీ దాసరి సునీత అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి గ్రామంలో పశుగ్రాస విత్తన ఉత్పత్తి క్షేత్రంలో పశుగ్రాస వారోత్సవాలు ముగింపు కార్యక్రమం జరిగింది.జిల్లా వ్యాప్తంగా ఈనెల 7వతేదినుండి 14వతేదివరకు వివిద ప్రాంతాల్లో పశుగ్రాస వారోత్సవాలను నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ తోపాటు జిల్లా పరిశ్రమవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రేమ్చంద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ తక్కువ ఖర్చుతో అధిక పాలదిగుబడి పొంది రైతులుఆర్థికంగా అభివృద్ధిచెందాలన్నా రు.బుక్కరాయసముద్రం సహాయ సంచాలకులు డాక్టర్ ఏవి రత్నకుమారన మాట్లడుతూ ధాన్యపు,పప్పు జాతిపశుగ్రాసల ప్రాముఖ్యతనుతెలియజేస్తూ 75% ధాన్యపు జాతి,25% పప్పు జాతి పశుగ్రాసాలు వాడినట్లయితే పశువుల్లో ఉత్పత్తి పునరుత్పత్తి సక్రమంగా జరుగుతాయన్నారు.డాక్టర్ రాధిక మాట్లడుతూ ఎల్నినొ ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొనే భాగంగా ప్రీమాన్సూన్ డ్రైయి సోయింగ్ పద్దతిలో వివిద రకాల పశుగ్రాస విత్తనాలు నూనెజాతి విత్తనాలు ఆకుకూర విత్తనాలు అన్నీకలిపి వర్షం పడక ముందే నేలలో వేయడంవలన తక్కువ వర్షానికి కూడ అవన్నీ పశుగ్రాస పంటలుగా పచ్చిరొట్టె ఎరువుకింద మారి నేలను సారవంతంగా అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏడి డాక్టర్ జుబ్రహ్మాణ్యం,శిక్షణా కేంద్రం ఏడి రామచంద్రరెడ్డి,మండల పవవైద్యాదికారి గోవిందురాజులు పాల్గొన్నారు.

## 11 మంది టీచర్లకు నియామక ఉత్తర్వులు అందజేత

**అనంతపురం న్యూటౌన్, జూలై 14 ప్రభాతవార్త**

డీఎస్సీ 2008 లో అపాయింట్ మెరిట్ 2010లో జరిగింది. 11 మంది టీచర్ అభ్యర్థులను కొన్ని రకాల వల్ల 2011 లో తొలగించడం జరిగింది. దీంతో వారు కోర్టును ఆశ్రయించారు. వారిని తిరిగి చేర్చుకోవాలని కోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో ఆ 11 మంది అభ్యర్థులకు మంగళవారం నియామక ఉత్తర్వులు అందజేసినట్లు ఇన్ ఛార్జ్ డీఈఓ శ్రీనివాసరావు తెలిపారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ గడువు పొడిగింపు

**కదిరి, జులై 14 ప్రభాతవార్త**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గడువును పొడిగించినట్లు కదిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కళాశతి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని గడువులోగా ఓటర్లకు అందజేసిన ఎన్యుమరేషన్ ఫారాలను బిఎల్ఓలకు సమర్పించాలని ఆమె సూచించారు. ఈ నెల 15-6-2026 నుంచి 24-7-2026 వరకు బిఎల్ఓల ఇంటింటి సందర్శన 24-7-2026లోపు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, 31న ముసాయిదా ఓటరు జాబితా, 31 నుంచి 30-8-26 వరకు క్లైమ్స్, అభ్యంతరాల దాఖలు కాలం 31-7-2026 నుంచి 28-9 వరకు నోటీస్ దశ, అభ్యంతరాల పరిష్కారం 3-10-2026న తుది ఓటరు జాబితా ప్రచురణ జరుగుతుందన్నారు. కావున కదిరి అసెంబ్లీ నియోజకవర్గం 161లోని అర్హులైన ఓటర్లు ఇప్పటి వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు లేదా అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉన్నవారు పొడిగింపు గడువులోగా తమ ప్రాంతంలోని బూత్ లెవెల్ అధికారులను సమర్పించి ఫారాలు పూర్తి చేసి అందజేయాలని ఆమె కోరారు.

## కదిరి సిఐగా బి.వెంకటేశ్వర్లు

**కదిరి, జులై 14 ప్రభాతవార్త**



బి.వెంకటేశ్వర్లు (ఫైల్)

కదిరి పట్టణ సిఐగా బి.వెంకటేశ్వర్లను నియమిస్తూ జిల్లా ఎస్పీ సతీష్కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న సిఐ డివి.నారాయణరెడ్డిని తాడిపత్రి రూరల్ విఆర్ఎస్కు బదిలీ చేశారు. సత్యసాయి జిల్లా కేంద్రంలోని డిసిఆర్బిలో విధులు నిర్వహిస్తున్న బి.వెంకటేశ్వర్లను కదిరి పట్టణ సిఐగా నియమించారు. రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

## అనంత ఛాంపియన్ షిప్ క్రీడా పోటీల్లో పెరవళి విద్యార్థుల ప్రతిభ



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిడిఓ భాస్కర్

**శింగనమల, జులై 14 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆకులేడు ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి అనంత ఛాంపియన్ షిప్ పోటీలను ఎంపిడిఓ



విజేతలతో ఎంపిడిఓ భాస్కర్, ఎంఈఓ నరసింహారాజు

భాస్కర్ ప్రారంభించారు. ఈ పోటీలలో అండర్-14 కోకో బాలుర విభాగంలో జడ్పిహెచ్ఎస్ పెరవలి జట్టు విజేతగా నిలిచి ఛాంపియన్ షిప్ను కైవసం చేసుకుంది. అలాగే అండర్-14 కోకో బాలికల విభాగంలో రన్నర్స్గా నిలిచి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను రన్నర్స్ క్రీడాకారులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహారెడ్డితో కలిసి మండల ఎంపిడిఓ భాస్కర్, మండల విద్యాధికారి నరసింహారాజు, పాఠశాల హెచ్ఎం గోవిందరాజులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. క్రీడాకారులు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## ఈ నెల ఆఖరి లోగా పంటల భీమా ప్రీమియం చెల్లించండి

**- మండల ఏఓ అన్వేష్కుమార్**



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు

**శింగనమల, జులై 14 ప్రభాతవార్త**

ఈ నెల ఆఖరిలోగా పంటల భీమా ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్కుమార్ రైతులకు తెలియజేశారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన ఆకులేడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వాతావరణ భీమా, ప్రధాన మంత్రి పసల్ భీమా యోజన గురించి రైతులకు తెలియజేశారు. బ్యాంకులలో లేదా మీసేవా సెంటర్లలో రైతే స్వయంగా సాగు ధృవీకరణపత్రం అందజేస్తూ ఇన్సురెన్స్ చేయవచ్చని తెలియజేశారు.

## మహిళల పై జరిగే నేరాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ సుబ్బరాయుడు

**బుక్కరాయసముద్రం జూలై 14 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం సిఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ సుబ్బరాయుడు మాట్లడుతూ విద్యార్థులకు మహిళల పై జరిగే నేరాల నియంత్రణ,స్త్రీ రక్ష భద్రతా చర్యలు,అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవల వినియోగం,సైబర్ భద్రత,బాల్య వివాహాల నిరోధం వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రతగా ఉండాలని సూసించారు.బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అటువంటి ఘటనలు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.మహిళలు,బాలికలు ఎటువంటి సమస్యలు ఎదురైనా నిర్భంయంగా పోలీసులను సంప్రదించాలని ప్రజల భద్రతకోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుందర, ఉపాధ్యాయులు పోలీసులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు అండగా వైఎస్ఆర్సిపి నాయకత్వం

**- వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం నాయకుడు బొమ్మన శ్రీరామిరెడ్డి**

**శింగనమల, జులై 14 ప్రభాతవార్త**



వైఎస్ఆర్సిపి నాయకులు రంగస్వామిని పరామర్శిస్తున్న బొమ్మన శ్రీరామిరెడ్డి

మండల పరిధిలోని నాయిన వారిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వడ్ల రంగస్వామి, హార్ట్ సర్జరీ అనంతరం తన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నాడని తెలుసుకున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం నాయకుడు బొమ్మన శ్రీరామిరెడ్డి మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగస్వామి త్వరగా కోలుకుంటాడని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ కార్యకర్తల కష్ట సుఖాల్లో వైఎస్ఆర్సిపి ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బాదే ఆదినారాయణ, నారాయణస్వామి, ఆదినారాయణ, రంగయ్య, కొరివిపల్లి రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి నరసింహులు, కృష్ణ రెడ్డి, ఇరువెందుల ప్రసాద్, కోనారెడ్డి, సుధీర్రెడ్డి, నరసాపురం ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF SURNAME**

I. **MADDIPALLI VARALAXMI** (Old Name) W/o **MADDIPALLI LOKANATH**. D.No, 20/196-1, HANUMESH NAGAR, Guntakal Town & Mandal, Anantapuramu Dist, A.P , Pin-515801, I have changed my Surname from **MADDIPALLI VARALAXMI** (Old Name) TO **VADDAMANU VARALAXMI** (New name) Hence forth I am being called as **VADDAMANU VARALAXMI** for all purpose.

**CHANGE OF SURNAME**

I **MULLAH ARIF** (Old Name) S/o **MULLAH ABDUL RAWOOF** D.No. 12-1-35, 6th Cross Sai Nagar, Anantapur Town Anantapuramu Dist - 515001. I have changed my Surname from **MULLAH ARIF** (Old Name) TO **MULLA ARIF** (New name) Hence forth I am being called as **MULLA ARIF** for all purpose.

04ATP13.qxd:04ATP13.qxd 15/07/26 10:33 PM Page 1



# చిన్న గాయం అని నిర్లక్ష్యం చేయకండి...

### - అది మీ కాలును కోల్పోయే పరిస్థితికి దారి తీయవచ్చు!..
### - కిమ్స్ సవీర కన్సల్టెంట్ ప్లాస్టిక్, కాస్మెటిక్ సర్జన్ డా. కమ్మిటి వరుణ్ తేజ్..



కిమ్స్ సవీర కన్సల్టెంట్ ప్లాస్టిక్, కాస్మెటిక్ సర్జన్ డా. కమ్మిటి వరుణ్ తేజ్..

**అనంతపురం, జులై 14 ప్రభాతవార్త బ్యూరో**

మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారికి పాదంపై ఏర్పడే చిన్న గాయం కూడా చాలా ప్రమాదకరంగా మారవచ్చు. చిన్నగాటు, ముల్లు గుచ్చుకోవడం, చెప్పు వల్ల ఏర్పడిన బొబ్బ, లేదా పాదంలో పగుళ్ల వంటి చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేస్తే, అవి తీవ్రమైన ఇన్ఫెక్షన్‌గా మారి చివరకు కాలు తొలగించాల్సి నపరిస్థితికి దారితీయవచ్చు. ప్లాస్టిక్, పునర్నిర్మాణ శస్త్రచికిత్స నిపుణులు డయాబెటిక్ ఫుట్‌చికిత్స లో కీలకపాత్ర పోషిస్తారు. చాలామంది ప్లాస్టిక్‌సర్జరీ అంటే కేవలం అందానికి సంబంధించిన శస్త్రచికిత్స లేనని భావిస్తారు. కానీ వీరుఇన్ఫెక్షన్ ఉన్న కణజాలాన్ని తొలగించడం, చర్మ మార్పిడి, ఫ్లాప్ సర్జరీలు ద్వారా గాయాలను మూసివేయడం, కాలును కాపాడడం మరియు తిరిగి నడిచేలా చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు.

**మీ పాదాలను ఎలా కాపాడుకోవాలి..?**

ప్రతిరోజూ పాదాలను జాగ్రత్తగా పరిశీలించండి. ఇంట్లో కూడా చెప్పులు లేకుండా నడవకండి. సరైన సైజు, సౌకర్యవంతమైన చెప్పులు ధరించండి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచండి. పాదంపై చిన్నగాయం కనిపించినా, వాపు, ఎర్రబారడం, చీము, దుర్వాసన లేదా నల్లగా మారడం కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. నొప్పి లేదని గాయం చిన్నదని అనుకోకండి. డయాబెటిస్ వల్ల నరాల స్పందన తగ్గిపోవడంతో ప్రమాదకరమైన గాయాలుకూడా నొప్పి లేకుండా ఉండవచ్చు. ఈ ప్లాస్టిట్ సర్జరీ డే సందర్భంగా ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తుంచుకుందాం. డయాబెటిక్ ఫుట్ గాయం అత్యవసర వైద్య సమస్య. సరైన సమయంలో చికిత్స తీసుకుంటే కాలుమాత్రమేకాదు, వ్యక్తి స్వతంత్ర జీవితం, ఉపాధి, జీవన నాణ్యత కూడా కాపాడుకోవచ్చు. "ఈ రోజు చిన్న గాయాన్ని నిర్లక్ష్యం చేస్తే... రేపు మీ కాలును కోల్పోయేపరిస్థితి రావచ్చు. అప్రమత్తంగా ఉండండి- త్వరగా చికిత్స తీసుకోండి మీ కాలును కాపాడుకోండి".

# తాడిపత్రి పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే జె.సి



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జె.సి

**తాడిపత్రిఅర్బన్, జూలై 14 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని సిపిఐ కాలనీలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఇందులో భాగంగా కాలనీవాసులు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి దృష్టికి పలు సమస్యలు తీసుకరాగా సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలి

### కెజిబివి పాఠశాల, సంక్షేమ హాస్టల్స్‌ను తనిఖీ చేసిన రాష్ట్ర ఆహార కమిటీ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి



సంక్షేమ వసతి గృహంలో భోజనం నాణ్యతను పరిశీలిస్తున్న ఆహార కమిటీ సభ్యులు లక్ష్మిరెడ్డి

**కదిరి, జులై 14 ప్రభాతవార్త**

సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కదిరి నియోజకవర్గంలోని కస్తూర్బా పాఠశాల, ట్రైబుల్ సంక్షేమ గురుకుల పాఠశాల ప్రభుత్వ గిడ్డంగి, కాల సముద్రంలో గల సోషల్ సంక్షేమం గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, వంటశాల, పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. కాల సముద్రం వద్దఉన్న సోషల్‌వెల్ఫేర్, ట్రైబుల్ వెల్ఫేర్ హాస్టల్స్నఉ



అధికారులతో మాట్లాడుతున్న ఆహార కమిటీ సభ్యులు లక్ష్మిరెడ్డి

తనిఖీ చేసి విద్యార్థులతో ముఖాముకి మాట్లాడారు. వారికిఅ ందుతున్న భోజనం, నిత్యావసర సరుకులపై ఆచా తీశారు. వార్డెన్లు నిరంతరం అందుబాటులో ఉంటూ విద్యార్థులకు ఆరోగ్యం, పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ గిడ్డంగిని తనికీ చేసి అక్కడ ఉన్న నిల్వలను, పంపిణీ రికార్డులను పరిశీలించి ఎక్కడ అక్రమాలకు తావు లేకుండా అర్హులకు సరైన సమయంలో సరైన పరిమాణంలో నాణ్యమైన రేషం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పేదలు, విద్యార్థుల కొరకు సరఫరా చేస్తున్న ఆహార ధాన్యాల పంపిణీలో ఎలాంటి అలసత్వాన్ని వహిస్తే సహించేది లేదన్నారు. ఆహార భద్రత చట్టం కింద లబ్దిదారులకు అందాల్సిన ప్రయోజనాలు సక్రమంగా అందేలా చూడటం, సంక్షేమ నిలయాల నిర్వావహకులు, సరఫరా అధికారుల కనీస బాధ్యత అన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వంశీకృష్ణరెడ్డి, సివిల్ సప్లై డిఎం రాజు నాయక్, జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారి రాజేంద్రకుమార్‌రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారులు మోహన్‌రామ్, రెడ్డి బాలాజీ, హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలలను సందర్శించిన రాష్ట్ర పరిశీలకురాలు అనురాధ



ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో సైన్స్ నమూనాను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జులై 14 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి పిఎం శ్రీ పాఠశాలల పనితీరు అమలను పరిశీలించడానికి రాష్ట్ర కెజిబివిల ఎజిసిడి అనురాధ అనంతపురం జిల్లాకి విచ్చేశారు ఇందులో భాగంగా అనంతపురం నవోదయ కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను, రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కురుగుంటలోని అంబేద్కర్ గురుకులం పాఠశాలలను సందర్శించి పాఠశాల పనితీరు అమలను పిఎం శ్రీ పథకం ద్వారా వచ్చినటువంటి వివిధ రకాల సైన్స్ ల్యాబ్ లను ఒకేషనల్ ట్రేడ్స్‌ను ఆట స్థలాలను పరిశీలించారు. అలాగే విద్యార్థుల అభ్యసనను, ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిఎం శ్రీ పాఠశాలలు పేద విద్యార్థుల పాలిట వరము అని కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేకమైన అదనపు సౌకర్యాలు ఇందులో కల్పించబడ్డాయని అందులో భాగంగా సోలార్ ప్యానల్స్ ఫైర్ ఎగ్జాస్టర్స్ సీసీ కెమెరాలు ఇటీవల పాఠశాలకు వచ్చాయని ఇప్పటికే అనంతపురం జిల్లాలో ఉన్న 26 పిఎం శ్రీ పాఠశాలల్లో పాల్ లాబులు ఏర్పాటు చేసి ఉన్నాయని ఈ సంవత్సరం కొత్తగా మరో 15 పీఎం శ్రీ పాఠశాలకు పాల్ ల్యాబ్ మంజూరయ్యాయని త్వరలోనే వాటిని కూడా ఏర్పాటు చేసి పిల్లల యొక్క వ్యక్తిగత అభ్యసన స్థాయికి తగిన బోధన అందుబాటులోకి వస్తుందని తెలియజేశారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లో భాగంగా మన రాష్ట్రంలోని పిఎం శ్రీ పాఠశాలలు పంజాబ్ రాష్ట్రం తో పెయిర్ అయ్యాయని అందులో భాగంగా పంజాబీ భాషా సంస్కృతులు మన పిల్లలకు పరిచయం చేస్తున్నామని తెలియజేశారు. పాఠశాలల పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకురాలు వెంట సమగ్ర శిక్ష ఏఎంఓ వేణుగోపాల్ పాల్గొన్నారు.

# జాతీయ స్కేటింగ్ పోటీలలో అదరగొట్టిన అనంత బాలుడు

### - జాతీయ స్కేటింగ్ లో బండి దక్షిత్ కు రజతం



స్కేటింగ్ చేసే బాలుడికి కప్పును అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, జూలై 14 ప్రభాతవార్త**

కాకినాడలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 13వ జాతీయ స్కేటింగ్ పోటీలలో అనంతపురం నగరానికి చెందిన బాలుడు అద్భుతమైన ప్రతిభ కనబరిచాడు. నగరంలోని లక్ష్మి సినర్జీ పాఠశాలలో ద్వితీయశ్రేణి (రెండవతరగతి) చదువుతున్న పాతవూరు అంబారపు వీధికిచెందిన బండి దక్షిత్ జాతీయస్థాయిపోటీలలో అద్భుతంగా రాణించి రజత (వెండి) పతకం కైవసం చేసుకున్నాడు. హెడ్.కోచ్ నాగేంద్ర, కోచ్ అఖిల్‌ల సమర్ధవంతమైన పర్యవేక్షణ, ఉత్తమ శిక్షణతోనే దక్షిత్ ఈఘనత సాధించినట్లు క్రీడావర్గాలు వెల్లడించాయి. జాతీయ స్థాయిలో పతకం సాధించి జిల్లాకు, పాఠశాలకు గర్వకారణంగా నిలిచిన బండి దక్షిత్ ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, స్థానిక క్రీడాభిమానులు ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో దక్షిత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ
### - జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ జులై 14 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. బుధవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు.

# వేధిస్తున్న సిబ్బంది కొరతతో నిరంతర విద్యుత్ సాధ్యమేనా..?

### -పెరుగుతున్న విద్యుత్ కనెక్షన్లు.. ఉద్యోగుల నియామకాలు నిల్ - అరకొర సిబ్బందిపైనే తీవ్రమైన పనిభారం..

**పామిడి, జులై 14 ప్రభాతవార్త**

ఏపీఎస్పీడీసీఎల్ విద్యు త్ ఉపకేంద్రాల్లో సబ్బంది కొరత వేధిస్తున్న నేపద్యం లో వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫ రా సాద్యమేనా.. అన్న అభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. విద్యుత్ ఉపకేంద్రాల్లో సిబ్బంది కొరత క్షేత్రస్థాయిలో తీవ్రమైన సమస్యగా మారుతోంది. పెరుగుతున్న విద్యుత్ కనెక్షన్లకు అనుగు ణంగా అవసరమైన నియామకాలు లేకపోవటం కారణంగా ఉన్నటువంటి అరకొర సిబ్బందిపై తీవ్ర పనిభారం పడుతోందన్నది పలువరి వాధన. మండంలో మూడు33-11 కేవి విద్యుత్ ఉపకేంద్రాలు (పామిడి, ఎద్దులపల్లి, కత్రిమల) ఉన్నాయి. వాటిపరదిలోని పామిడి, పి.కొత్తపల్లి, పి.కొండాపురం, ఎద్దులపల్లి, రామగిరి, కట్టకిందపల్లి, దిబ్బసానిపల్లి, పాళ్యం అప్పాజిపేట, ఖాదర్‌పేట, అనుంపల్లి, ఓబుళాపురం, దేవరపల్లి, తంబళ్ళపల్లి, పొగురూ రు, గజరాంపల్లిన్ల, ఎద్దురూరు, అక్కాజాంపల్లి, రామరాజుపల్లి గ్రామాలకు లైన్‌మెన్, జూనియర్ లైన్‌మెన్, హెల్పర్లు ఇతరత్ర సిబ్బంది లేనట్లు ఆయా విద్యుత్ ఉపకేంద్రాల వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుత తరుణంలో వర్షాకాలం కావటం ఈదురు గాలుల ప్రభావంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండటం ద్వార వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పగలు రాత్రి



సమయాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడ్డప్పుడు తిరిగి విద్యుత్ సరఫరాను అందించటంలో ఉన్నటువంటి అరకొర సిబ్బంది పడుతున్న అవస్థలు వర్ణణాతీతం. ఇదేక్రమంలో నిరంతర విద్యుత్ సరఫరా అంటూ సంబదిత అధికారులు ప్రకటిస్తున్న క్రమంలో తగినంత సిబ్బంది లేకపోవటంతో అది ఎలా సాధ్యమన్నది ప్రశ్నార్థకమే. ఇప్పటికైనా సంబందిత శాక ఉన్నతాధికార యంత్రాంగం స్పందించి విద్యుత్ ఉపకేంద్రాల్లో తగినంత ఉద్యోగుల నియామకాలను చేపట్టి వినియోగదాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యానికి అనుగుణంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనావుందని పలువరు కోరుతున్నారు.

# రూ.18 లకు కొని రూ.23 లకు అమ్మి..!

### - తాడిపత్రిలో ఆగని బియ్యం దందా..!
### - తప్పుచేసి దొరికినా తగ్గేదేలే అంటున్న వ్యాపారులు
### - 17 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న విజిలెన్స్




నిఘా అధికారులు స్వాధీనం చేసుకున్న పీడీఎస్ బియ్యం

**తాడిపత్రి, జులై 14, ప్రభాతవార్త:**

తాడిపత్రి ప్రాంతంలో చౌక బియ్యం దందా యథేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. మంగళవారం ఉదయం విశాల్‌మార్ట్ సమీపంలోని చంద్ర ఇంటి వద్ద నిల్వ ఉంచిన 17 క్వింటాళ్ల చౌక బియ్యాన్ని విజిలెన్స్ ఎస్సై గోపాలుడు ఆధ్వర్యంలోని అధికారుల బృందం స్వాధీనం చేసుకుంది. ఓ రేకుల షెడ్డులో నిందితుడు మేడసరి గంగాధర్ ఈ పీడీఎస్ బియ్యాన్ని సేకరించి 40 సంచుల్లో నిల్వ ఉంచినట్లు, వీటిని ప్రజల నుంచి కిలో రూ. 18 లకు కొని రూ. 23 లకు విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆ లెక్కన వీటి విలువ బహిరంగ మార్కెట్‌లో దాదాపు రూ.40 వేలు ఉంటుందని అంచనా. నిల్వ ఉంచిన ఈ బియ్యాన్ని కర్నాటకకు తరలిస్తున్నట్లు, పేదలకు ప్రభుత్వం పంపిణీ చేయుచున్న స్టోరు బియ్యాన్ని అక్రమంగా నిల్వచేయడం, అధిక లాభాలకు అమ్ముకోవడం చట్టరీత్యా నేరమని తెలిపి సదరు పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వివరించారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సీఎస్‌డీటీకి అప్పగించి మేడసరి గంగాధర్‌పై చట్టపరమైన చర్యలకు సిఫార్సు చేసినట్లు విజిలెన్స్ ఎస్సై గోపాలుడు తెలిపారు. పదే పదే పట్టుబడుతున్నా పీడీఎస్ బియ్యం వ్యాపారులు తగ్గేదేలా అన్నట్లు తమ బియ్యం దందాను కొనసాగిస్తూనే ఉండటం గమనార్హం. పౌరసరఫరాల శాఖలో సిబ్బంది కొరత, పోలీసుల నిరాసక్తత, అడపాదడపా మాత్రమే నిర్వహించే విజిలెన్స్ తనిఖీలు పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నాయి.

# అంటకాగడం.. వంతపాడటం..మామూలే..!

### - బీఎల్‌వోలను కాకుండా బీఎల్‌ఏలను సత్కరించడంపై విమర్శలు



ఓ పార్టీ కార్యకర్త(బీఎస్ఏ)లను సత్కరిస్తున్న తహసీల్దార్

**యాడికి(తాడిపత్రి), జులై14, ప్రభాతవార్త:**

కష్టపడి ఫలితాలను సాధించిన వారిని సత్కరించడంలో తప్పులేదు. కానీ రాజకీయ పార్టీలకు ప్రతినిధులుగా ఎన్నికల ప్రక్రియ(సర్)లో పాల్గొన్నవారిని ఓ మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఇలా సత్కరించడం పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం తరపున ఎస్ఐఆర్‌లో పాల్గొని మెరుగైన ఫలితాలు సాధించడంలో నిరంతరం శ్రమించిన బీఎల్‌వోలను కాదని ఇలా ఓ పార్టీ కార్యకర్త(బీఎల్ఏ)లను యాడికి మండల తహసిల్దార్ సత్కరించడంపై సిబ్బందిలోనే తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. తాము కష్టపడి ఎస్ఐఆర్ దరఖాస్తులు అప్‌లోడ్ చేసి నిర్దేశించిన లక్ష్యాలకు చేరువ చేసి మండల ప్రతిష్టను ఇనుమడింప చేస్తే తమ పార్టీ స్వలాభం కోసం పరిశీలనకు మాత్రమే వచ్చిన కార్యకర్తలను మాత్రమే ఇలా గౌరవించి తమను నిర్లక్ష్యం చేయడం పట్ల పలువురు బీఎల్‌వోలే కాక సాధారణ జనం కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. కింది స్థాయి ఉద్యోగులు, సిబ్బంది అధికార పార్టీతో అంటకాగడం..వంతపాడటం ..మామూలేనని, మండలానికి దిశానిర్దేశం చేసే స్థాయిలో ఉన్న అధికారులు కూడా ఇలా వ్యవహరించడం సమంజసమేనా అనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగేతర వ్యక్తుల ప్రాబల్యం ఇటీవల పెరిగిపోతోందనడానికి ఈ సంఘటనే నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన హోదాలో ఉన్నవారు ఇలాంటి సంఘటనల పట్ల ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని ప్రజాస్వామ్యవాదులు పేర్కొంటున్నారు.

# హాస్టల్స్ లోకి అనధికార వ్యక్తులకు అనుమతి లేదు...!

### - ఉత్తర్వులు జారీ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ - హర్షం వ్యక్తం చేస్తున్న వార్డెన్లు

**అనంతపురం న్యూటౌన్, జూలై 14 ప్రభాతవార్త**

సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్ లోకి అనధికారి వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధిస్తూ ఆ శాఖ డైరెక్టర్ బి. లావణ్య వేణి ఏప్రిల్ 7న ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం జిల్లాలో 55 సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్ ఉన్నాయి. అందులో మూడవ తరగతి నుండి డిగ్రీ ఆపై వరకు వేలాది మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుతున్నారు. తాజాగా కర్నూలు ఏఎస్ డబ్ల్యూ ఓ ,ఇతర హెచ్ డబ్ల్యూఓలతో కలిసి డైరెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. కొన్ని విద్యార్థి సంఘాలు/ సంస్థలు హాస్టళ్లలోకి అనధికారికంగా ప్రవేశించడం, హెచ్ డబ్ల్యూఓలను బెదిరించడం, భారీగా డబ్బు డిమాండ్ చేయడం,వారి నుండి నిధులు వసూలు చేయడం వంటి విషయాలలో తాము ఎదుర్కొంటున్నామని, అందువల్ల తమ జిల్లాలో జరిగిన ఈ సంఘటనను ప్రస్తావిస్తూ, దీనిపై విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థుల భద్రత, రక్షణ, శ్రేయస్సును నిర్ధారించడానికి ఆదేశాలు జారీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయంలో సాధారణ అనధికార ప్రవేశాల ఉదంతాలతో పాటు, కర్నూలు జిల్లా ఏఎస్ఐడబ్ల్యూ ఓ పరిధిలో, నమోదుకాని విద్యార్థి సంఘాలు మరియు యూనియన్లు అనుమతి లేకుండా సాంఘిక సంక్షేమ హాస్టళ్లలోకి ప్రవేశించిన నిర్దిష్ట సంఘటనలు జరిగినట్లు గుర్తించారు. అంతేకాకుండా పత్రికా ప్రతినిధులు, మీడియా, సోషల్ మీడియా సిబ్బంది మరియు ఇతర ప్రైవేట్ వ్యక్తులు ముందస్తు అనుమతి లేకుండా హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించిన ఉదంతాలు కూడా ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు సాంఘిక సంక్షేమ హాస్టళ్ల భద్రత, గోప్యత మరియు క్రమశిక్షణకు సంబంధించి తీవ్రమైన ఆందోళనలను కలిగిస్తున్నాయని, ఈ విషయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నుండి ఇలాంటి సంఘటనలే నివేదించబడుతున్నాయని మా దృష్టికి వచ్చిందని, ఈ విషయం యొక్క తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి, హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశాన్ని కఠినంగా నియంత్రించాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతూ ఆదేశాలు జారీ చేశారు. అలాగే విద్యార్థి సంఘాల ప్రతినిధులు, మీడియా లేదా ప్రైవేట్ వ్యక్తులతో సహా ఎటువంటి అనధికార వ్యక్తులను సంబంధిత జిల్లా అధికారి ముందస్తు అనుమతి లేకుండా అనుమతించకూడదని కూడా ఆ ఆదేశాలలో



జిల్లా కేంద్రంలో గెల్డప్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ఎస్సీ హాస్టల్స్ గేటు వద్ద ఏర్పాటుచేసిన బోర్డు

పేర్కొన్నారు. అందువల్ల హాస్టల్లో ఉండే విద్యార్థుల భద్రత, గోప్యత మరియు శ్రేయస్సును కాపాడటానికి, సంబంధిత జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారులు పలు మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలని డైరెక్టర్ ఆదేశించారు. ఏ ఉల్లంఘనసైనా తీవ్రంగా పరిగణించబడుతుంది.

**అనధికార ప్రవేశంపై కఠినమైన నిషేధం:**

పత్రికా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా సిబ్బంది మరియు ప్రైవేట్ వ్యక్తులతో సహా ఏ అనధికార వ్యక్తులైనా, సంబంధిత అధికారి నుండి ముందస్తు అనుమతి లేకుండా హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించడం ఖచ్చితంగా నిషిద్ధం.

**ముందస్తు అనుమతి తప్పనిసరి:**

పత్రికా ప్రతినిధులు/మీడియా లేదా ఇతర వ్యక్తుల సందర్శన ఏదైనా, సంబంధిత జిల్లా కలెక్టర్ లేదా జిల్లా అధికారి నుండి ముందస్తు వ్రాతపూర్వక అనుమతితో మాత్రమే అనుమతించబడుతుంది. అటువంటి సందర్శనలు సరిగ్గా నమోదు చేయబడాలి.

**సందర్శకుల నియంత్రణలు:**

సందర్శకులను ఒకవేళ అనుమతిస్తే అధీకృత సమయాల్లో మరియు ఖచ్చితంగా కేటాయించిన సందర్శకుల ప్రాంతాలలో మాత్రమే అనుమతించాలి. హాస్టల్ గదుల్లోకి ప్రవేశం ఖచ్చితంగా నిషిద్ధం.

**నివాసితుల జవాబుదారీతనం:**

హాస్టల్ ప్రాంగణంలోకి అనధికార వ్యక్తులను అనుమతించినట్లు లేదా వారికి ఆతిథ్యం ఇచ్చినట్లు తేలిన ఏ నివాసి అయినా హాస్టల్ నుండి తొలగించబడతారు.

**లింగ పరిమితులు:**

అన్ని పరిస్థితులలోనూ బాలికల హాస్టళ్లలోకి పురుషుల ప్రవేశం ఖచ్చితంగా నిషిద్ధం.

**భద్రతా చర్యలను పటిష్టం చేయడం:**

సందర్శకుల రిజిస్టర్లను పూర్తి వివరాలతో నిర్వహించడం, అవసరమైన చోట భద్రతా సిబ్బందిని నియమించడం,సీసీటీవీ వ్యవస్థలను ఏర్పాటు చేయడం/ పర్యవేక్షించడం సంబంధిత అధికారులచే క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడం.

**అధికారుల బాధ్యత:**

ఈ సూచనల అమలులో ఏవైనా లోపాలు జరిగితే హాస్టల్ సంక్షేమ అధికారులు, ఏఎస్ఐబ్ల్యూఓలు మరియు జిల్లా అధికారులు వ్యక్తిగతంగా బాధ్యత వహించవలసి ఉంటుంది. సామాజిక సంక్షేమ శాఖ పరిధిలోని సంబంధిత క్షేత్రస్థాయి కార్యకర్తలందరికీ అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని మరియు పైన పేర్కొన్న మార్గదర్శకాలను ఎటువంటి విచలనం లేకుండా ఖచ్చితంగా పాటించేలా చూడాలని జిల్లా కలెక్టర్లందరికీ విజ్ఞప్తి. ఈ మార్గదర్శకాల ఉల్లంఘనను తీవ్రంగా పరిగణిస్తామని మరియు బాధ్యులైన అధికారులపై ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కూడా ఆదేశించడమైనది.

**లోపలికి ప్రవేశం నిషేధం బోర్డులు ఏర్పాటు:**

సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు అనధికారి వ్యక్తులు, స్టూడెంట్ యూనియన్లు, ఆర్గనైజేషన్లు, ప్రెస్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, ఇతరులకు హాస్టల్స్ లోకి ప్రవేశం లేదని వార్డెన్లు హాస్టల్ గేట్ బయట బోర్డులు (ఫ్లెక్సీ) ఏర్పాటు చేస్తున్నారు. అందులో అనంతపురం డివిజన్ లో గిల్డప్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న హాస్టల్ గేటు వద్ద బోర్డు ఏర్పాటు చేశారు. వీటితోపాటు అన్ని హాస్టల్స్ లో కూడా బోర్డులు ఏర్పాటు చేయనున్నారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న వార్డెన్లు:**

హాస్టల్స్ లోకి అనధికారి వ్యక్తుల ప్రవేశాలను నిషేధిస్తూ సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంపై ఎస్సీ హాస్టల్స్ వార్డెన్లు, డివిజన్, జిల్లా అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.